నేటి కందం- నేటికి అందం

గురు దేవుడగు రవీంద్రుని
వర గీతాంజలి ప్రపంచ బహుమతి గొనగన్
పర పాలకులను ముదమున
సరు బిరుదము నొసగినారు జనులు హసింపన్ !!

(3-6-1915 టాగోర్ కు సర్ బిరుదు వచ్చిన రోజు)



-రాధశ్రీ
సెల్:9494481210

# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

చురక

తెలంగాణ సాధనలో
తెగిపోని జన బంధం
తలవంచని కిశోరాల
త్యాగాల రుణ గంధం
హైజాక్ చేయాలనే
ఆలోచన మానండి
పార్టీలు మన రాష్ట్రం
ప్రగతి దీక్ష పూనండి



-వేల్పుల నారాయణ
9440433475

హైదరాబాద్ మంగళవారం 3-6-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-50 001. సంపుటి :31 సంచిక:230 పేజీలు:6 వెల: రూ.1/-


# తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నేరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం -రేవంత్ రెడ్డి



హైదరాబాద్, జూన్ 2: దశాబ్దాల పోరాటంతో తెలంగాణను సాధించుకున్నామని, పదేళ్ల తర్వాత తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నేడు జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగిస్తూ, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే తమ ప్రభుత్వ ప్రధాన అజెండా అని స్పష్టం చేశారు. తాము అధికార పగ్గాలు చేపట్టే సమయానికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ తీవ్ర గందరగోళంలో ఉందని, గత పదేళ్లలో నిర్లక్ష్యానికి గురైన అనేక కీలక వ్యవస్థలను ప్రస్తుతం చక్కదిద్దే పనిలో నిమగ్నమయ్యామని తెలిపారు.

## మహిళా సాధికారతకు ప్రత్యేక చర్యలు

తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు మహిళలే మూలస్తంభాలని సీఎం అన్నారు. "కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం. వారికి ఇప్పటికే రూ.21 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలను అందించాం. పాఠశాలల నిర్వహణ బాధ్యతలను కూడా మహిళా సంఘాలకే అప్పగించాం. రుణాలు ఇచ్చి బస్సులు కొనుగోలు చేయించి, వాటిని ఆర్టీసీకి అద్దెకు తీసుకుని మహిళా సంఘాలకు ఆదాయం కల్పిస్తున్నాం. త్వరలోనే క్యూఆర్ కోడ్ కార్డు ద్వారా మహిళలకు ఉచితంగా వైద్యపరీక్షలు చేయించే పథకాన్ని కూడా తీసుకురాబోతున్నాం" అని రేవంత్ రెడ్డి వివరించారు.

## రైతు సంక్షేమానికి అగ్ర తాంబూలం

రైతుల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రజా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని ముఖ్యమంత్రి తెలిపారు. "మేం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోపే రూ. 2 లక్షల లోపు రైతుల రుణాలను మాఫీ చేశాం. ఈ పథకం కింద రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.26 వేల కోట్లు జమ చేశాం. సన్నవడ్లు పండించిన రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్నాం. దీని ఫలితంగా రాష్ట్రంలో సన్న వడ్ల సాగు గణనీయంగా పెరిగింది. ప్రస్తుతం రాష్ట్రంలో రూ.2.75 లక్షల టన్నుల సన్న ధాన్యం ఉత్పత్తి అవుతోంది. రైతుల భూములపై ఎలాంటి వివాదాలు లేకుండా చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం. అందుకోసమే 'భూభారతి' కార్యక్రమాన్ని తీసుకువస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు.

## యువత, విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి

ఉద్యోగ నియామకాల విషయంలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉందని సీఎం అన్నారు. నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేరుస్తూ వారి విశ్వాసాన్ని చూరగొన్నామని చెప్పారు. సివిల్స్‌కు ఎంపికైన వారికి ప్రోత్సాహకంగా రూ.లక్ష అందిస్తున్నామని, విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. "ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నాం. ఇందుకోసం రూ.200 కోట్లతో భవన నిర్మాణ పనులు చేపట్టాం. గురుకుల విద్యార్థులంతా ఒకే ప్రాంగణంలో ఉండాలన్నది మా ప్రభుత్వ ఉద్దేశం" అని రేవంత్ రెడ్డి అన్నారు.

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్య, వైద్య రంగాలను ప్రక్షాళన చేసిందని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు డైట్, కాస్మొటిక్ చార్జీలను పెంచామని, ఉస్మానియా ఆసుపత్రికి పూర్వవైభవం తీసుకొస్తామని హామీ ఇచ్చారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.10 లక్షలకు పెంచినట్టు తెలిపారు. "వందేళ్లలో జరగని కులగణనను తెలంగాణ ప్రభుత్వం చేపట్టింది. ఈ విప్లవాత్మక నిర్ణయంతో కేంద్ర ప్రభుత్వంలోనూ కదలిక వచ్చింది. రాబోయే జనగణనలో కులగణన అంశాన్ని కూడా చేర్చుతామని కేంద్రం ప్రకటించింది" అని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

అంతకు ముందు. గన్ పార్క్‌లో అమరవీరుల స్థూపానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. ఈ వేడుకలో పలువురు మంత్రులు పాల్గొన్నారు. మరోవైపు రాజ్‌భవన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ.. తెలంగాణ అభివృద్ధి కొనసాగాలని ఆకాంక్షించారు.

# తెలంగాణ ప్రజలకు రాష్ట్రపతి, ప్రధాని రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

న్యూ డిల్లీ జూన్ 2, (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం. తెలంగాణ ఏర్పడి నేటితో 11 యేళ్లు పూర్తి చేసుకొని 12వ యేట అడుగుపెట్టింది. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. అన్ని జిల్లాల్లోనూ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకి పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కేంద్ర మంత్రి అమిత్ షా తదితరులు తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా, సాంకేతికంగా అభివృద్ధి సాధిస్తోందని రాష్ట్రపతి ముర్ము పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు పురోగతిలో మరింత ముందుకు సాగాలని కోరుకుంటున్నా అంటూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.మరోవైపు దేశ పురోగతికి లెక్కలేనంత కృషి చేసేలా తెలంగాణ ప్రసిద్ధి చెందిందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. రాష్ట్ర అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టినట్లు తెలిపారు. తెలంగాణ ప్రజల మెరుగైన జీవన సౌలభ్యానికి కేంద్రం కృషి చేస్తోందని ఈ సందర్భంగా ప్రధాని పేర్కొన్నారు. అదేవిధంగా కేంద్ర మంత్రి అమిత్ షా సహా పలువురు నేతలు తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.

# ఉద్యమ వీరులకు రూ.కోటి పురస్కారం ..



హైదరాబాద్, జూన్ 2: తెలంగాణ ఉద్యమం లో కీలక పాత్ర పోషించిన తొమ్మిది మందికి కోటి రూపాయల నగదు పురస్కారాన్ని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందచేశారు. తెలంగాణ ఉద్యమం లో ప్రజల గుండెల్లో నిలిచిన కవులు కళాకారులు సాహితీవేత్తలు తొమ్మిది మందికి కోటి రూపాయల నగదు పురస్కారం అందిస్తామని తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ రోజున ముఖ్యమంత్రి ప్రకటించారు. అప్పుడే పేర్లు ప్రకటించారు.

వారందరికీ రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భంగా పెరేడ్ గ్రౌండ్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారికి నగదు పురస్కారం అందించారు. ఎక్కా యాదగిరి రావు, అందెశ్రీ, సుద్దాల అశోక్ తేజ, జయరాజు, పాశం యాదగిరి నేరుగా కోటి నగదు చెక్ ను అందుకున్నారు. దివంగత గూడ అంజయ్య, గద్దర్ కుటుంబ సభ్యులు నగదు పురస్కా రాన్ని అందుకున్నారు. ప్రజాకవి గోరటి వెంకన్న కార్యక్రమానికి హాజరు కాలేదు. కానీ ఆయన కుమార్తె ఆయన తరపున చెక్ అందుకున్నారు.

ఇది ఇలా ఉంటే గోరటి వెంకన్న ప్రస్తుతం బీఆర్ఎస్ ఎమ్మెల్సీగా ఉన్నారు. పురస్కారం ప్రకటించినప్పుడు కేసీఆర్ అనుమతితో తీసుకుంటానని చెప్పారు. రూ.కోటి తీసుకోవద్దని చెప్పలేకపోయారు. ఆయననేరుగా తీసుకోకపోయినా కుమార్తెను పంపించారు. మరోవైపు తాను అవార్డును తిరస్కరించానని గతంలో నందిని సిధారెడ్డి చెప్పుకున్నారు. బీఆర్ఎస్ నేతలు అభినందించి వచ్చారు. కానీ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ మాత్రం తిరస్కరించలేదు.

# ప్రజల వద్దకే రెవెన్యూ సేవలు.. నేటి నుంచి అన్ని మండలాల్లో సదస్సులు : మంత్రి పొంగులేటి



హైదరాబాద్, జూన్ 2: తెలంగాణలో గత ప్రభుత్వం స్వార్ధం కోసం రెవెన్యూ వ్యవస్థను దుర్వినియోగపరచిన విధానాన్ని, జరిగిన తప్పులను సరిచేసి మొత్తం వ్యవస్థను ప్రక్షాళన చేసి భూ వరిపాలనను ప్రజల వద్దకే తీసుకువెళ్తున్నామని రెవెన్యూ. హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం రెవెన్యూ సదస్సులపై సోమవారం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కోరిన విధంగా రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా భూభారతి చట్టాన్ని అమలులోకి తీసుకు వచ్చినట్లు చెప్పారు. జూన్ 3వ తేదీ నుంచి 20 వరకు రాష్ట్ర వ్యాప్తంగా భూ భారతి చట్టంలో భాగంగా మిగిలిన అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్ని రెవెన్యూ గ్రామాలకు తహశీల్దార్ తో కూడిన బృందం వెళ్తుందన్నారు. ప్రజల వద్దకే రెవెన్యూ అనే నినాదంతో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కరిస్తుందన్నారు.

## ఆనాటి ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో..

ఆనాటి ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాల వల్ల రైతులు వారి ప్రమేయం లేకుండానే భూ సమస్యల్లో చిక్కుకున్నారని, సమస్యల గురించి ఎవరిని సంప్రదించాలో తెలియని పరిస్థితి ఉండేదని మంత్రి అన్నారు. ఏ సమస్యకైనా కోర్టు మెట్లు ఎక్కవలసిందేనని, కానీ ఈనాడు ఈ ఇందిరమ్మ ప్రభుత్వం వారి వద్దకే వెళ్లి ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగానే వారి సమస్యలను పరిష్కరిస్తుందన్నారు. ఇప్పటికే ఈ దిశగా ప్రభుత్వం చేపట్టిన చర్యలు విజయవంతమయ్యాయని అన్నారు. మొదటగా నాలుగు పైలట్ మండలాల్లో 72 రెవెన్యూ గ్రామాలలో నిర్వహించిన సదస్సుల్లో 13 వేలకు పైగా దరఖాస్తులు రెండో విడతలో 28 మండలలో 421 రెవెన్యూ గ్రామాలల్లో నిర్వహించిన సదస్సుల్లో 42 వేల దరఖాస్తులు వచ్చాయని, వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేసి ఇప్పటి వరకు 60 శాతం వరకు భూ సమస్యలు పరిష్కరించడం జరిగిందని అన్నారు. అధికంగా సాదా బైనామాలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయని, ఈ అంశం కోర్టు పరిధిలో ఉందని, దీనికి త్వరలో పరిష్కారం చూపిస్తామని తెలిపారు.

## ప్రభుత్వానికి, ప్రజలకు రెవెన్యూ శాఖ వారధి

ప్రభుత్వానికి ప్రజలకు రెవెన్యూ శాఖ వారధిగా ఉంటుందని, ఈ విభాగం సమర్ధవంతంగా పనిచేసినప్పుడే ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు ఆకాంక్షలు నెరవేరి ప్రభుత్వం కోరుకున్న ఫలితాలు లభిస్తాయని పొంగులేటి అన్నారు. ప్రజలు కోరుకుంటున్న దిశలో రెవెన్యూ వ్యవస్థ పనిచేయాలన్నారు. గత ప్రభుత్వంలో కొందరికే పరిమితమైన రెవెన్యూ సేవలు గ్రామ స్థాయిలో అందించడానికి తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో ముందుకు వెళ్తుందన్నారు. ముఖ్యంగా కలెక్టర్లు మానవీయ కోణంలో భూ సమస్యలు పరిష్కరించాలని, ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటించి భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో భాగంగా ప్రజల వద్దకు వెళ్లే రెవెన్యూ యంత్రాంగం మానవతా దృక్పథంతో వ్యవహరించి ప్రజలతో మమేకం కావాలని, వీలైనంతవరకూ వారి సమస్య పరిష్కారం చేసేలా వ్యవహరించాలన్నారు.







# నీట్ పీజీ పరీక్ష వాయిదా

న్యూఢిల్లీ, జూన్ 2:దేశవ్యాప్తంగా వైద్య విద్యలో పీజీ ప్రవేశాల కోసం జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించే ఈ ఏడాది నీట్ పీజీ పరీక్ష అనూహ్యంగా వాయిదా పడింది. ఈ మేరకు వైద్యశాస్త్ర పరీక్షల జాతీయ బోర్డు ఇవాళ కీలక నిర్ణయం తీసుకుంది.

నీట్ పీజీ పరీక్ష వాయిదా వేయడానికి గల కారణాలను కూడా బోర్డు వెల్లడించింది. సింగిల్ షిఫ్ట్ లోనే పరీక్ష నిర్వహించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలే ఈ నిర్ణయానికి కారణమయ్యాయి.నీట్ పీజీ పరీక్ష జూన్ 15న జరగాల్సి ఉంది. అయితే ఎంబీబీఎస్ తో పాటు డెంటల్ కోర్సుల్లో ప్రవేశాలకు రెండు షిఫ్ట్ లకు బదులుగా ఒకే షిఫ్ట్ లో పరీక్ష నిర్వహించాలని దాఖలైన పిటిషన్లను విచారించిన సుప్రీంకోర్టు.. ఈ మేరకు నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ కు ఆదేశాలు ఇచ్చింది.

దీంతో ఇప్పటికే ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం సింగిల్ షిఫ్ట్ లో పరీక్ష నిర్వహణ సాధ్యం కాకపోవడంతో బోర్డు ఇవాళ కీలక నిర్ణయం ప్రకటించింది. జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న నీట్ పరీక్షల్లో అక్రమాలపై ఇప్పటికే విమర్శలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో పారదర్శకత ఉండాలంటే సింగిల్ షిఫ్ట్ లో పరీక్షలు నిర్వహిచాలని సుప్రీంకోర్టు సూచించింది.

# సిక్కింలో దారుణం.. విరిగిపడిన కొండచరియలు..

## -ముగ్గురు సైనికులు మృతి.. ఆరుగురు మిస్సింగ్

సిక్కిం జూన్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్ )(; : ప్రకృతి ప్రకోపానికి సిక్కింలో దారుణం చోటు చేసుకుంది. మాగాన్ జిల్లాలోని లాచన్ నగరంలో ఆదివారం సాయంత్రం 7 గంటల సమయంలో కొండచరియలు విరిగి ఆర్మీ కాంప్‌పై పడ్డాయి. ఈ దుర్ఘటనలో ముగ్గుర సైనికులు మృతి చెందగా.. మరో ఆరుగురు ఆచూకి దొరకడం లేదు. మృతి చెందిన వ్యక్తులు హవల్దార్ లఖ్వీందర్ సింగ్, లాన్స్ నాయక్ మునీష్ ఠాకూర్, పోర్టర్ అభిషేక్ లఖడాగా గుర్తించారు. మృతదేహాలను వెలికి తీసి పోస్ట్‌మార్టంకి తరలించారు. గల్లంతైన ఆరో ఆరుగురి కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. ఈ దుర్ఘటనలో మృతి చెందిన ముగ్గురు సైనికులకు భారత ఆర్మీ సంతాపం తెలియజేసింది.

# దేశంలోనే సుసంపన్న రాష్ట్రంగా తెలంగాణ - డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



ఖమ్మం, జూన్ 2:తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే సుసంపన్నంగా నిలిపేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులకు నివాళులర్పించారు. అలాగే జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ కుల మతాలకతీతంగా విద్యార్థులకు విద్యను అందిస్తున్నామని చెప్పారు.

## రెవెన్యూ శాఖ పటిష్టతకు చర్యలు

రెవెన్యూ శాఖను పటిష్టం చేసేందుకు చర్యలు చేపట్టామని, ఇందులో భాగంగా ప్రతి గ్రామానికి వరిపాలన అధికారిని నియమిస్తున్నామని భట్టి తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. మన ఆడబిడ్డల ప్రయాణ ఖర్చులు ఆలోచించి వారి ప్రయాణ ఖర్చులు ఉచితం చేశామని గుర్తు చేశారు. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల విద్యుత్ వినియోగిస్తున్న వారికి ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, నిరాశ్రయులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు కేటాయించిందన్నారు. రైతులకు రుణ మాఫీ చేసి రైతులు తిరిగి రుణ మాఫీ పొందడానికి మార్గం సుగమం చేశామన్నారు. ప్రస్తుత యాసంగికి బోనస్ చెల్లించనున్నామని చెప్పారు.

మద్దులపల్లిలో 20 కోట్ల రూపాయలు ఖర్చు చేసి మార్కెట్ యార్డ్ నిర్మించుకుంటున్నామన్నారు. ఇందిరా మహిళ శక్తి కింద మహిళా మార్ట్, మహిళ క్యాంటీన్ లు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో స్వయం సహాయక సభ్యులతో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు ఏర్పాటు చేశామని చెప్పారు. గురుకులాల్లో చదివే విద్యార్థుల కు 40 శాతం డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. వంద ఎంబీబీఎస్ సీట్ల సామర్థ్యం కలిగిన మెడికల్ కాలేజీలను రూ.130 కోట్లతో నిర్మించామన్నారు.

రూ.20 కోట్ల నిధులతో రోడ్డు ప్రమాద ఘటనలో చికిత్స అందించేందుకు అత్యవసర విభాగాలు నిర్మించామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులతో పాటు మైనార్టీ విద్యార్థులకు పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందిస్తున్నామని చెప్పారు.

ఖమ్మం నగరం చుట్టూ జాతీయ రహదారులు రానున్నాయి, రింగ్ రోడ్డుకు చర్యలు చేపట్టామని భట్టి చెప్పారు. మున్నేరు నది పై తీగల వంతెన నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. అన్ని గ్రామ పంచాయతీలలో వైకుంఠ ధామం నిర్మించామన్నారు. అక్రమంగా గనులు తరలిస్తున్న వాహనాలను సీజ్ చేసి, 825 కేసులు నమోదు చేసి కోటి 36 లక్షల జరిమాన విధించడం జరిగిందని తెలిపారు. కొత్తగా కల్లూరు పట్టణాన్ని మున్సిపాలిటీ గా ఏర్పాటు చేశామన్నారు. సర్దార్ పటేల్ స్టేడియం లో 8 కోట్ల 50 లక్షలతో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ ఏర్పాటు చేశామని, సీఎం కప్ పోటీలకు ఖమ్మం జిల్లా నుండి 382 మంది క్రీడాకారులు పాల్గొని 20 బంగారు పతకాలు, 12 వెండి, 15 కాంస్య పతకాలు సాధించారని అన్నారు. భూతాపాన్ని తగ్గించడానికి ప్రభుత్వం వన మహోత్సవం ప్రారంభించిందని, 2024-25 సంవత్సరానికి గాను 31 లక్షల మొక్కలు నాటే లక్ష్యంతో ఇప్పటికే 34 లక్షల మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామని చెప్పారు.

# కూకట్ పల్లిలో డ్రగ్స్ కలకలం.. ఆరుగురు అరెస్ట్

హైదరాబాద్, జూన్ 2: మహానగరంలో మరోసారి డ్రగ్స్ కలకలం రేపుగుతుంది. కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్ విక్రయిస్తున్న ముఠాను ఎస్‌ఓటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అద్దంకి నుంచి వచ్చి కూకట్‌పల్లిలోని వివేకానంద నగర్ కాలనీలో డ్రగ్స్ విక్రయిస్తున్నారు ఈ నిందితులు.

కాగా, పక్కా సమాచారంతో దాడి చేసిన ఎస్‌ఓటీ పోలీసులు.. ఆరుగురు డ్రగ్ పెడ్లర్లను అరెస్ట్ చేశారు. ఇక, ఈ నిందితుల నుంచి సుమారు 800 గ్రాముల ఎపిడ్రిన్, హెరాయిన్, 5 మొబైల్ ఫోన్లు, రూ.50 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. అయితే, ఈ డ్రగ్ ముఠాలో తిరుపతికి చెందిన ఓ కానిస్టేబుల్ ఉన్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం అతడు పరారీలో ఉన్నట్లు హైదరాబాద్ ఎస్‌ఓటీ పోలీసులు వెల్లడించారు.

మరోవైపు, సికింద్రాబాద్ లో కూడా భారీగా డ్రగ్స్ ను టీఎస్ నాబ్ పట్టుకుంది. నైజీరియాకి చెందిన ఇమాన్యుయల్ ను అదుపులోకి తీసుకున్నారు. ఇమాన్యుయల్ నుంచి 150 గ్రాముల కొకైన్ పాటు ఎక్స్టసీ పిల్స్ ను స్వాధీనం చేసుకున్నారు. రెండు కోట్ల పైచిలుకు డ్రగ్స్ ని స్వాధీనం చేసుకున్నారు టీఎస్ నాబ్ సిబ్బంది. చదువుకోవడానికి ఇండియాకు వచ్చి డ్రగ్స్ అమ్ముతున్న ఇమాన్యుయల్.. ఇండియా నుంచి వస్త్రాల ఎగుమతి పేరుతో డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నట్లు గుర్తించారు. ఒకడంత వస్త్రాల ఇంపోర్ట్ ఎక్స్ పోర్ట్ పేరుతో డ్రగ్స్ బిజినెస్ కొనసాగించాడు. ఒక్క నెలలోనే కోటి రూపాయలకు పైచిలుకు డ్రగ్స్ ను ఈ నైజిరియన్ అమ్మినట్లు తేలింది. ఇండియా- నైజీరియా మధ్య పలుమార్లు తిరుగుతూ డ్రగ్స్ స్మగ్లింగ్ చేశాడని టీఎస్ నాబ్ అధికారులు వెల్లడించారు

# శారీరక, పర్యావరణ ఆరోగ్య ప్రదాత సైక్లింగ్ !

## (03 జూన్ "ప్రపంచ సైకిల్ దినోత్సవం" సందర్భంగా)

బాల్యంలో సైకిల్‌ను అబ్బురంగా చూసి, మురిసి, నడిపించే ప్రయత్నాలు చేసి, అనుబంధాన్ని పెంచుకొని, గాయాలు చేసుకొన్న గుర్తులు ఎన్నో ఎన్నెన్నో. సామాన్యుడి పుష్పక విమానం, పేదోడి రవాణా ద్విచక్ర వాహనం సైకిల్ లేదా బైసికిల్. అందరికీ అందుబాటు ధరల్లో లభించే ఘన చరిత్ర సైకిల్‌ది. చూడడానికి సరళంగా కనిపిస్తూ, యజమాని ఆరోగ్యాన్ని కాపాడుతూ, పర్యావరణ పరిరక్షణకు గొడుగులు పడుతూ, సంతోషాల విందులు వడ్డిస్తూ, ప్రకృతి అందాలను పరిచయం చేస్తూ, పరిశుద్ధ గాలిని అందిస్తూ, హరిత అభివృద్ధికి దోహదపడుతూ, సాహస క్రీడలకు ఉపకరిస్తూ, మన కుటుంబాలతో అమూల్య బంధాలను పెనవేసుకున్నది మనం అమితంగా ప్రేమించే సైకిల్. మానవాళికి పలు రకాల అమూల్య సేవలను అందిస్తున్న సైకిల్ ప్రాధాన్యాన్ని గుర్తించిన ఐరాస 2018లో తీసుకున్న తీర్మానం ప్రకారం ప్రతి ఏట 03 జూన్ రోజున "ప్రపంచ సైకిల్ దినోత్సవం" లేదా "వరల్డ్ బైసికిల్ డే" పాటించడం ఆనవాయితీగా మారింది.

సుస్థిరాభివృద్ధి దిశగా సైక్లింగ్:

శిలాజ ఇంధనాలను వినియోగించే మోటారు సైకిల్ లేదా బైక్, కారు, బస్సు లాంటి వాహనాల వినియోగం పెరగడంతో పర్యావరణంలో కార్బన్ ఉద్గారాల పెరిగి భూతాపం లాంటి పలు విపత్తులకు దారి తీస్తున్న వేళ, మనకు ఆరోగ్య ప్రదాయిగానే కాకుండా పర్యావరణ హితం కోసం ఉపయోగపడుతున్న సైకిల్ వాడకాన్ని ప్రోత్సహించడం, ఇతర వాహనాల వినియోగాన్ని తగ్గించడం, సుస్థిరాభివృద్ధికి ఉపయోగపడడం, రేపటి తరానికి సైకిల్ ఉపయోగాలను వివరించడం లాంటి లక్ష్యాలను ప్రపంచ సైకిల్ దినోత్సవం వేదికలు దోహదపడుతున్నాయి. 2025 ప్రపంచ సైకిల్ దినం ఇతివృత్తంగా "ఆరోగ్యం, సమానత్వం, సుస్థిరాభివృద్ధికి సైకిల్ వినియోగం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతోంది.

సైకిల్ ఘన చరిత్ర:

1817లో 'కార్ల్ వాన్ డ్రైస్' అను వ్యక్తి సైకిల్‌ను కనుగొని, దానికి 'దండీ హార్స్' లేదా"లవుఫ్‌మెషిన్" లేదా "స్విఫ్ట్‌వాకర్" అని నామకరణం చేశాడు. 1880ల్లో బ్రిటీష్ పాలకుల సరదా వాహనంగా భారత్‌లోకి ప్రవేశించిన సైకిల్, అనతి కాలంలోనే ప్రజాదరణ పొందడం, 1900ల్లో మధ్య తరగతి/అధిక ఆదాయ వర్గాల మన్ననలు పొందింది. 1923లో ముంబాయ్‌లోని యువకులు సాహసోపేతంగా 70,000 కిమీ సైకిల్ యాత్రను 5 ఏండ్ల పాటు నిర్వహించి ప్రపంచ పర్యాటన చేయడంతో ప్రజల దృష్టి సైకిల్‌పై పడింది. 1930ల్లో భారత ప్రభుత్వం సైక్లింగ్‌ను క్రీడగా భారత సైక్లింగ్ ఫెడరేషన్ వేదిక గుర్తించింది. 1950ల్లో భారత్‌లో అట్లాస్ సైకిల్స్ తయారీపరిశ్రమ నెలకొల్పారు. నేడు అన్ని వర్గాల, వయస్సుల వారితో సైకిల్ ఒక విడదీయరాని సంబంధాన్ని ఏర్పరచుకుంది.

డిజిటల్ యువతలోనే కాదు, తల్లిదండ్రుల్లో కూడా సైకిల్ పట్ల కొంత నిరాదరణ నెలకొని ఉంది. మోటారు వాహనాల వరదలో సైకిల్ కొట్టుకుపోతున్నది, సైకిత్ చైయిన్ తెగిపోతున్నది. సైకిల్‌పై తల్లిదండ్రులకే ప్రేమ సన్నగిల్లుతున్న వేళ నేటి పిల్లలు, యువత కూడా సైక్లింగ్ పట్ల ఆసక్తి చూపడం లేదు. మన ఆరోగ్యం కోసం, పర్యావరణ పరిరక్షణ కోసం ఉపకరిస్తున్న సైకిల్‌కు పూర్వ వైభవం తేవడానికి నేటి పెద్దలు పూనుకోవాలి. రేపటి ఆరోగ్యకర సమాజ స్థాపనకు విత్తులు నాటాలి.

–డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# మే 2025లో క్యాప్టివ్ మరియు కమర్షియల్ గనుల నుండి నెలవారీ ఉత్పత్తి మరియు పంపకం

న్యూఢిల్లీ, జూన్ 1:మే 2025 నెలలో క్యాప్టివ్ మరియు కమర్షియల్ గనుల నుండి బొగ్గు ఉత్పత్తి బలమైన పనితీరును కనబరిచింది. మే 2025లో మొత్తం 16.432 మిలియన్ టన్నుల (ఓ) బొగ్గు ఉత్పత్తి చేయబడింది, ఇది మే 2024తో పోలిస్తే 24.57% వార్షిక వృద్ధిని సూచిస్తుంది.

ఉత్పత్తితో పాటు, బొగ్గు పంపకం కూడా గణనీయంగా పెరిగింది. మే 2025లో మొత్తం 17.499 మిలియన్ టన్నుల (ఓ) బొగ్గు పంపబడింది, ఇది గత సంవత్సరం మే 2024లో పంపిన దాన్ని అధిగమించింది.

ఇది మే 2024తో పోలిస్తే 13.763% పెరుగుదలను సూచిస్తుంది. ఉత్పత్తి మరియు పంపకం రెండింటిలోనూ పెరుగుదల విద్యుత్, ఉక్కు మరియు సిమెంట్ వంటి ముఖ్యమైన పరిశ్రమలకు స్థిరమైన బొగ్గు సరఫరాను నిర్ధారిస్తుంది.

అదనంగా, మే నెలలో, వివిధ బొగ్గు బ్లాకులకు స్టేజ్-ఎ మరియు స్టేజ్-II అటవీ అనుమతులు మరియు మైనింగ్ లీజు అమలుతో సహా మూడు ముఖ్యమైన అనుమతులు పొందబడ్డాయి.

అంతేకాకుండా, ఆరు బొగ్గు బ్లాకులకు వెస్టింగ్ ఆర్డర్లు 2025 మే 29న సంతకం చేయబడ్డాయి. ఈ బ్లాకులను ఆరు రాష్ట్రాల్లో ఏర్పాటు చేశారు: మహారాష్ట్ర (1 బ్లాక్), ఒడిశా (1), ఛత్తీస్‌గఢ్ (2), జార్ఖండ్ (1), మరియు మధ్యప్రదేశ్ (1), ఇవన్నీ 11వ విడత వేలం కింద ఉన్నాయి.

ఈ సానుకూల పరిణామాలు బొగ్గు ఉత్పత్తిని పెంచడానికి మరియు స్వావలంబన (ఆత్మనిర్భర్) భారత్ దార్శనికతకు దోహదపడటానికి బొగ్గు మంత్రిత్వ శాఖ యొక్క స్థిరమైన ప్రయత్నాలను హైలైట్ చేస్తాయి.

# భారతదేశంలో ఎలక్ట్రిక్ ప్యాసింజర్ కార్ల తయారీని ప్రోత్సహించే పథకానికి ప్రభుత్వం మార్గదర్శకాలను తెలియజేస్తోంది



న్యూఢిల్లీ, జూన్ 2:గౌరవనీయులైన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ దార్శనిక నాయకత్వంలో భారత ప్రభుత్వం, ఎలక్ట్రిక్ వాహనాల (ఇవిలు)పై ప్రత్యేక దృష్టి సారించి, దేశీయ ప్రయాణీకుల కార్ల తయారీని ప్రోత్సహించడానికి ఒక భవిష్యత్తు దృక్పథంతో కూడిన పథకాన్ని ఆమోదించింది. ఈ మైలురాయి చొరవ 2070 నాటికి నికర సున్నాను సాధించడం, స్థిరమైన చలనశీలతను పెంపొందించడం, ఆర్థిక వృద్ధిని నడిపించడం మరియు పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడం అనే భారతదేశ జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా ఉంది. ఇది భారతదేశాన్ని ఆటోమోటివ్ తయారీ మరియు ఆవిష్కరణలకు ఒక ప్రధాన ప్రపంచ గమ్యస్థానంగా దృఢంగా స్థాపించడానికి రూపొందించబడింది.

భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ "భారతదేశంలో ఎలక్ట్రిక్ ప్యాసింజర్ కార్ల తయారీని ప్రోత్సహించే పథకం" కోసం వివరణాత్మక మార్గదర్శకాలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ఓఉఎ మార్చి 15, 2024న ఈ పథకం నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ఆర్థిక మంత్రిత్వ శాఖలోని రెవెన్యూ శాఖ కూడా మార్చి 15, 2024న ఈ పథకం నిబంధనలకు అనుగుణంగా దిగుమతి సుంకాలను తగ్గించేందుకు నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ఈ పథకం కింద దరఖాస్తులను ఆహ్వానించడానికి నోటీసును త్వరలో తెలియజేయాలని ప్రతిపాదించబడింది, దీని ద్వారా భావి దరఖాస్తుదారులు ఆన్‌లైన్ దరఖాస్తులను సమర్పించగలరు.

ఈ పథకం ప్రపంచ ఎలక్ట్రిక్ వాహనాల తయారీదారుల నుండి పెట్టుబడులను ఆకర్షించడానికి మరియు ఎలక్ట్రిక్ వాహనాల తయారీ గమ్యస్థానంగా భారతదేశాన్ని ప్రోత్సహించడానికి సహాయపడుతుంది. ఎలక్ట్రిక్ వాహనాల తయారీకి భారతదేశాన్ని ప్రపంచ పటంలో ఉంచడానికి, ఉపాధిని సృష్టించడానికి మరియు "మేక్ ఇన్ ఇండియా'' లక్ష్యాన్ని సాధించడానికి కూడా ఈ పథకం సహాయపడుతుంది.

ఈ పథకం కింద పెట్టుబడి పెట్టడానికి ప్రపంచ తయారీదారులను ప్రోత్సహించడానికి, ఆమోదించబడిన దరఖాస్తుదారులు దరఖాస్తు ఆమోదం తేదీ నుండి 5 సంవత్సరాల కాలానికి 15% తగ్గించిన కస్టమ్స్ సుంకంతో కనీసం యుఎస్‌డి 35,000 డిఐఎఫ్ విలువ కలిగిన ఆ-4డబ్ల్యు యొక్క పూర్తిగా అంతర్నిర్మిత యూనిట్లు దిగుమతి చేసుకోవడానికి అనుమతించబడతారు.

పథకం యొక్క నిబంధనలకు అనుగుణంగా ఆమోదించబడిన దరఖాస్తుదారులు కనీసం రూ. 4,150 కోట్లు పెట్టుబడి పెట్టవలసి ఉంటుంది.

పత్రికా సమావేశంలో, కేంద్ర మంత్రి శ్రీ హెచ్.డి. కుమారస్వామి ఇలా అన్నారు:

"గౌరవనీయ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ దార్శనిక నాయకత్వంలో, భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఎలక్ట్రిక్ వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించి, దేశీయ ప్రయాణీకుల కార్ల తయారీని ప్రోత్సహించడానికి ఒక భవిష్యత్తు ప్రణాళికను ఆమోదించింది. ఈ మైలురాయి చొరవ 2070 నాటికి నికర జీరోను సాధించడం, స్థిరమైన చలనశీలతను పెంపొందించడం, ఆర్థిక వృద్ధిని నడిపించడం మరియు పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడం అనే భారతదేశ జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా ఉంటుంది. ఆటోమోటివ్ తయారీ మరియు ఆవిష్కరణలకు భారతదేశాన్ని ఒక ప్రధాన ప్రపంచ గమ్యస్థానంగా దృఢంగా స్థాపించడానికి ఇది రూపొందించబడింది.

ఎలక్ట్రిక్ వాహనాల తయారీకి భారతదేశాన్ని ప్రపంచ కేంద్రంగా నిలబెట్టడానికి ఈ పథకం వ్యూహాత్మకంగా రూపొందించబడింది. ?4,150 కోట్ల కనీస పెట్టుబడి పరిమితితో, ఇది ప్రముఖ ప్రపంచ మరియు దేశీయ ఆటగాళ్లకు దేశంలో దీర్ఘకాలిక తయారీ పాదముద్రలను స్థాపించడానికి వీలు కల్పించే విధాన వాతావరణాన్ని అందిస్తుంది. క్రమాంకనం చేయబడిన కస్టమ్స్ సుంకం రాయితీలు మరియు స్పష్టంగా నిర్వచించబడిన దేశీయ విలువ జోడింపు మైలురాళ్ల ద్వారా, ఈ పథకం అత్యాధునిక ఇవి సాంకేతికతలను ప్రవేశపెట్టడం మరియు స్వదేశీ సామర్థ్యాలను పెంపొందించడం మధ్య సమతుల్యతను సాధిస్తుంది.

దేశీయ విలువ జోడింపు లక్ష్యాలను తప్పనిసరి చేయడం ద్వారా ఈ పథకం 'మేక్ ఇన్ ఇండియా' మరియు 'ఆత్మనిర్భర్ భారత్' చొరవలను మరింత పెంచుతుంది, అదే సమయంలో ప్రపంచ మరియు దేశీయ కంపెనీలు భారతదేశం యొక్క గ్రీన్ మొబిలిటీ విప్లవంలో క్రియాశీల భాగస్వాములుగా మారడానికి అధికారం ఇస్తుంది.

# జీవితంలో సంపద లేకపోవడం లేదా దాని అధికం సముచితం కాదు - శ్రీ చౌహాన్



న్యూఢిల్లీ, జూన్ 2:కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ ఈరోజు న్యూఢిల్లీలోని ఔఆఓఅ కన్వెన్షన్ సెంటర్‌లో పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జీ 'సమగ్ర మానవతావాదం' తత్వశాస్త్రం యొక్క 60వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన జాతీయ స్మారక సింపోజియంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా, కేంద్ర మంత్రి 'సమగ్ర మానవతావాదం' అంటే ఏమిటో వివరించారు మరియు ప్రస్తుత సందర్భంలో దాని ఔచిత్యాన్ని హైలైట్ చేశారు.

సింపోజియంలో ప్రసంగిస్తూ, శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ, "నేను గౌరవనీయులైన పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జీ పాదాలకు నమస్కరిస్తున్నాను. నేను పూర్తి నమ్మకంతో చెబుతున్నాను: నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలు 'సమగ్ర మానవతావాదం' తత్వశాస్త్రంలో ఉన్నాయి. ఇది సంక్లిష్టమైన తత్వశాస్త్రం కాదు; బదులుగా, ఇది భారతీయ ఆలోచన యొక్క సారాంశం."

గతంలో, ప్రపంచంలో రాచరికాలు ఉండేవి, కానీ తరువాత ప్రజలు ఒకే వ్యక్తి ఎందుకు పాలించాలని ప్రశ్నించారు అని శ్రీ చౌహాన్ అన్నారు. స్వేచ్ఛ, సమానత్వం మరియు సోదరభావం యొక్క ఆదర్శాల కింద రాచరికాలు రద్దు చేయబడ్డాయి లేదా వాటి అధికారాలు గణనీయంగా తగ్గించబడ్డాయి. పాశ్చాత్య దేశాలను గుడ్డిగా అనుకరించవద్దని పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జీ అన్నారు. సమాజాన్ని, రాజ్యాన్ని నిర్మించడానికి భారతదేశానికి దాని స్వంత తత్వశాస్త్రం ఉందా అని ఆయన అడిగారు. అప్పుడే పండిట్ దీన్‌దయాళ్ జీ 'సమగ్ర మానవతావాదం'ను ప్రదానం చేశారు.వ్యవసాయం విషయంలో శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ, భారత ఆర్థిక వ్యవస్థకు ఏదైనా గొప్ప బలం ఉంటే అది వ్యవసాయమేనని అన్నారు. "నేను వ్యవసాయ మంత్రిని మాత్రమే కాదు; నేను 'వ్యవసాయం' అనే పదాన్ని జీవిస్తున్నాను. వ్యవసాయం మరియు రైతులు నా సిరల్లో నడుస్తున్నారు.''మానవతావాదం యొక్క వివిధ రూపాలను ప్రతిబింబిస్తూ, శ్రీ చౌహాన్ ఇలా అన్నారు, "న్యూటన్ గురుత్వాకర్షణ శక్తిని కనుగొన్నాడు, వస్తువులు నేలపై పడటానికి కారణం. ఈ ఆవిష్కరణ నుండి అతను అనుభవించిన ఆనందాన్ని తెలివి యొక్క ఆనందం అంటారు."జీవితంలో సంపద యొక్క ప్రాముఖ్యతను వెలుగులోకి తెస్తూ, పండిట్ దీన్‌దయాళ్ జీ భౌతిక వనరుల అవసరాన్ని కూడా నొక్కిచెప్పారని శ్రీ చౌహాన్ అన్నారు. జీవించడానికి మరియు ఆహారం, దుస్తులు మరియు నివాసం వంటి ప్రాథమిక అవసరాలను తీర్చడానికి డబ్బు ముఖ్యం. కానీ సంపద అనేది అతిగా లేకపోవడం లేదా అధికంగా ఆధిపత్యం వహించాల్సిన అవసరం లేదు.

# మే 2025 నెలవారీ బొగ్గు ఉత్పత్తి మరియు పంపకం

న్యూఢిల్లీ, జూన్ 2:గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే, మే 2025లో భారతదేశ బొగ్గు ఉత్పత్తి మరియు పంపకం స్థిరమైన వృద్ధిని సాధించింది. ఈ రంగంలో స్థిరమైన సరఫరా మరియు కార్యాచరణ స్థిరత్వాన్ని నిర్ధారించడానికి బొగ్గు మంత్రిత్వ శాఖ నిరంతర ప్రయత్నాలను ఇది ప్రతిబింబిస్తుంది.

మే 2025లో భారతదేశంలో మొత్తం బొగ్గు ఉత్పత్తి 86.24 ఓ (తాత్కాలిక)కి చేరుకుంది, ఇది గత సంవత్సరం ఇదే కాలంలో ఉత్పత్తి చేయబడిన 83.96 కంటే పెరుగుదలను సూచిస్తుంది. మే 2025లో క్యాప్టివ్/వాణిజ్య గనుల నుండి ఉత్పత్తి 16.93 ఓ (తాత్కాలిక)గా ఉంది, గత సంవత్సరం ఇదే కాలంలో నమోదైన 13.83 ఓ నుండి గణనీయమైన పెరుగుదలను నమోదు చేసింది. ఈ పెరుగుదల భారతదేశం యొక్క మొత్తం బొగ్గు ఉత్పత్తికి క్యాప్టివ్/వాణిజ్య మైనింగ్ యొక్క పెరుగుతున్న సహకారాన్ని హైలైట్ చేస్తుంది.

# హైదరాబాద్‌లో నాన్-ఫెర్రస్ రీసైక్లింగ్ వాటాదారులతో JNARDDC ప్రత్యేక ఇంటరాక్టివ్ మీట్‌ను నిర్వహించింది

న్యూఢిల్లీ, జూన్ 2:భారతదేశ రీసైక్లింగ్ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ఒక ముఖ్యమైన అడుగులో, జవహర్‌లాల్ నెహ్రూ అల్యూమినియం రీసెర్చ్ డెవలప్‌మెంట్ అండ్ డిజైన్ సెంటర్ (JNARDDC) యొక్క రీసైక్లింగ్ ప్రమోషన్ విభాగం హైదరాబాద్‌లోని నాన్-ఫెర్రస్ రీసైక్లింగ్ వాటాదారులు మరియు వ్యాపారులతో దృష్టి సారించిన ఇంటరాక్టివ్ మీట్‌ను నిర్వహించింది.

రీసైక్లర్లు, వ్యాపారులు, సేవా ప్రదాతలు వంటి నాన్-ఫెర్రస్ రీసైక్లింగ్ వాటాదారులతో నేరుగా పాల్గొనడం, ఆన్-గ్రౌండ్ సవాళ్లను అర్థం చేసుకోవడం మరియు రీసైక్లింగ్ రంగాన్ని ఆధునీకరించడం మరియు సాధికారపరచడం కోసం ఆచరణాత్మక మద్దతును అందించడం ఈ వర్క్‌షాప్ లక్ష్యం. ప్రాథమిక ఖనిజ మార్గ ఉత్పత్తికి అవసరమైన శక్తిలో కొంత భాగాన్ని మాత్రమే వినియోగించే రీసైక్లింగ్ పరిశ్రమ యొక్క పరివర్తన సామర్థ్యం ఈ సెషన్ యొక్క ముఖ్యాంశం. ఇది గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించడంలో మరియు భారతదేశం యొక్క వాతావరణ కార్యాచరణ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడంలో దాని కీలక పాత్రను నొక్కి చెబుతుంది.

భారతదేశంలో లోహ రీసైక్లింగ్ కోసం నోడల్ ప్రభుత్వ సంస్థగా నియమించబడిన JNARDDC), ఈ రంగంలో ఆవిష్కరణలను చురుగ్గా ముందుకు తీసుకెళ్తోంది. దాని రీసైక్లింగ్ ప్రమోషన్ డివిజన్ కింద ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు, ఇది అధునాతన మరియు సమర్థవంతమైన రీసైక్లింగ్ సాంకేతికతలను ప్రదర్శించడానికి అత్యాధునిక ప్రదర్శన ప్లాంట్‌ను ఏర్పాటు చేసే ప్రక్రియలో ఉంది.

పాల్గొనేవారిని ఉద్దేశించి JNARDDC) డైరెక్టర్ డాక్టర్ అనుపమ్ అగ్నిహోత్రి మాట్లాడుతూ, అనధికారిక, విచ్ఛిన్నమైన కార్యకలాపాల నుండి అధికారిక, నాణ్యత-స్పృహ మరియు సాంకేతికత ఆధారిత సంస్థలకు మారడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. "JNARDDC) ఇక్కడ అమలుదారుగా కాదు, పరిశ్రమకు స్నేహితుడు మరియు భాగస్వామిగా ఉంది" అని ఆయన ధృవీకరించారు, కామన్ ఫెసిలిటీ సెంటర్లను స్థాపించడంలో సహాయపడటానికి సాంకేతిక సహాయం మరియు నియంత్రణ మార్గదర్శకత్వం నుండి సమగ్ర మద్దతును రీసైక్లర్లకు హామీ ఇచ్చారు.

# ఒంటరిగానే పోటీ చేస్తాం.. 100 సీట్లు సాధించి అధికారం చేపడతాం- హరీశ్ రావు



హైదరాబాద్, జూన్ 2: బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందంటూ వస్తున్న వార్తలను బిఆర్ఎస్ పార్టీ సీనియర్ లీడర్ , మాజీ మంత్రి హరీశ్ రావు ఖండించారు. "కొందరు పనిగట్టుకుని బీఆర్ఎస్ పార్టీ బీజేపీలో కలుస్తుందని ప్రచారం చేస్తున్నారు. మా పార్టీ ఎవరితోనూ పొత్తు పెట్టుకోదు. ఒంటరిగానే పోటీ చేసి అధికారంలోకి వస్తుంది. ఈ విషయంపై కేసీఆర్ ఇప్పటికే కుండబద్దలు కొట్టి చెప్పారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీఆర్ఎస్ పార్టీకి 100 సీట్లు రావడం ఖాయం" అని ధీమా వ్యక్తం చేశారు.

తెలంగాణ భవన్‌లో జరిగిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న అనంతరం హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై పలు ఆరోపణలు చేశారు. "రేవంత్ రెడ్డి ఒక్క ప్రాజెక్టు అయినా కట్టారా.. ఒక్క చెరువు అయినా తవ్వారా.. రైతుబంధు, రైతుబీమా పథకాలను ఎగ్గొట్టారు. రుణమాఫీ కూడా పూర్తిస్థాయిలో చేయకుండా కొంతే చేశారు" అని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని దుయ్యబట్టారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్పడంలో అగ్రగామిగా నిలిస్తే, అభివృద్ధిలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అగ్రస్థానంలో ఉన్నారని అన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చినట్లు సీఎం చేసిన వ్యాఖ్యలను నిరూపిస్తే తాను తన పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు.

గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంలో బీజేపీ నేతలు ఎందుకు మౌనంగా ఉన్నారని హరీశ్ రావు ప్రశ్నించారు. ''అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్లి అయినా సరే గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకుంటాం. రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగించే ఏ చర్యనైనా సహించబోం" అని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వంలో కొందరు అధికారులు అతిగా ప్రవర్తిస్తున్నారని, వారి పేర్లను రెడ్‌బుక్‌లో రాసుకుంటున్నామని, సమయం వచ్చినప్పుడు వారికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

ఇటీవల రాష్ట్రంలో జరిగిన అందాల పోటీల నిర్వహణ సరిగా లేదని, దీనివల్ల రాష్ట్ర పరువు పోయిందని హరీశ్ రావు ఆరోపించారు. "అందాల పోటీలు నిర్వహించడం కూడా చేతకాక రాష్ట్ర ప్రతిష్ఠను మసకబార్చారు. మిస్ ఇంగ్లండ్ చేసిన ఆరోపణలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, సీసీ ఫుటేజీని బయటపెట్టాలి'' అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

## -జాతీయ జెండాను ఎగురవేసిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య




హన్మకొండ, జూన్ 2:(నేటినిజం ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఎగురవేశారు. పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. త్రివర్ణ పతాకం ఆవిష్కరణ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ స్వరాష్ట్రం సాధించేందుకు పోరాడిన అమరవీరుల త్యాగాలను రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో స్మరించుకుంటున్నామని పేర్కొన్నారు. తెలంగాణ దేశంలోనే యంగెస్ట్ రాష్ట్రం అని, అన్ని రంగాల్లో రాష్ట్రం ముందుకెళుతుందన్నారు. ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు రాష్ట్రం అభివృద్ధికి సంక్షేమానికి మరింత కృషి చేసి దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా నిలపాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా స్కౌట్స్, గైడ్స్ కు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్లు వై వి గణేష్, మేన శ్రీను, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్రం అవతరణ దినోత్సవం

మహబూబాబాద్, జూన్ 2: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రం అవతరణ దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ లు అమరవీరుల స్తూపానికి నివాళులర్పించి, కలెక్టరేట్లో జాతీయ జెండా ఆవిష్కరించారు.వీరితో పాటు ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, డీఎఫ్ఓ విశాల్, డి ఆర్ డి ఓ మధు సూదన రాజు,జిల్లా అధికారులు, పుర ప్రముఖులు, సిబ్బంది తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు.



# అమరవీరులకు మంత్రి పొంగులేటి నివాళి...



వరంగల్, జూన్ 2:వరంగల్ జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ మైదానంలో అంగరంగ వైభవంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నేడు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి పొంగలేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.. ముందుగా ఖిలా వరంగల్ మధ్యకోటలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలు అర్పించిన త్యాగధనులకు ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీసుల అధికారులు నిర్వహించిన పెరేడ్ లో పాల్గొని గౌరవ వందనం స్వీకరించారు. ఆ తర్వాత ఆయన రాష్ట్ర అవతరణ దినోత్సవం, జిల్లా ప్రగతిని ఉద్దేశించి ప్రసంగించారు. తెలంగాణ స్వరాష్ట్ర పోరాటంలో అమరులైన వారి కుటుంబాలను సత్కరించారు, భాదాతప్త హృదయంతో అమర వీరుల కుటుంబ సభ్యులు వారిని గుర్తు చేసుకుని చలించి పోతే వారిని ఓదార్చి పరామర్శించి, ప్రభుత్వం వారికి అండగా ఉంటదని భరోసా ఇచ్చారు మంత్రి పొంగులేటి.

వరంగల్ జిల్లా అధికారులు పట్టణ అభివృద్ధి, పథకాలపైన తయారు చేసిన శకటాలు, ఏర్పాటు చేసిన స్టాల్స్ లను సందర్శించారు.. ఇదే సమయంలో వేదిక దగ్గర రైతులకు విత్తనాలను అందించారు, తెలంగాణ సంస్కృతి, దేశభక్తి ఉట్టిపడేలా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు తిలకించి వారిని అభినందించారు..

ఈ కార్యక్రమంలో వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి , శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య , పాల్ రెడ్డి , శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి , కె ఆర్ నాగరాజ్ , జిల్లా కలెక్టరు, పోలీసు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు,అన్ని శాఖల జిల్లా అధికారులు, తెలంగాణ అమరవీరుల కుటుంబాలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హస్తమే అభయహస్తంగా "తెలంగాణ రైజింగ్" -వైఎస్ షర్మిల

అమరావతి, జూన్ 2: హస్తవే అభయహస్తంగా "తెలంగాణ రైజింగ్" నినాదంతో అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలుపుతూ ముందుకు సాగుతున్న రేవంత్ రెడ్డి సర్కార్ శుభాకాంక్షలు అంటూ ఎపిసిసి చీఫ్ వైఎస్ షర్మిల ట్విట్టర్ లో పోస్ట్ చేశారు.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. రాష్ట్రాలుగా వేరైనా తెలుగు ప్రజలు అందరం ఒక్కటే అని ఆమె అన్నారు. రాష్ట్రంలో నియంత పాలనకు, బానిసత్వానికి స్వస్తి చెప్పి, నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా పాలన అందిస్తోందని తెలిపారు. అభివృద్ధికి, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , ఇతర కేబినెట్ మంత్రులకు, ఎమ్మెల్యేలకు, పార్టీ నేతలకు వైఎస్ షర్మిల ట్విట్టర్ వేదికగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

# 'విక్షిత్ కృషి సంకల్ప అభియాన్' నాల్గవ రోజున ఉత్తర ప్రదేశ్‌లోని మీరట్ చేరుకున్న శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్

న్యూఢిల్లీ, జూన్ 2:విక్షిత్ కృషి సంకల్ప్ అభియాన్'లో నాల్గవ రోజు కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ ఈరోజు ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో రైతులతో సంభాషించారు. మీరట్‌లోని దబ్తువా గ్రామంలో, కేంద్ర వ్యవసాయ మంత్రి రైతులతో మాట్లాడారు, తరువాత జంగేతి గ్రామంలోని ఒక మంచంపై అనధికారిక సంభాషణ జరిగింది.

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన శ్రీ చౌహాన్, వ్యవసాయ శాస్త్రవేత్తలతో కలిసి రైతులతో ప్రత్యక్ష సంభాషణలో పాల్గొనడానికి ఒక బృందంగా ఈ పర్యటన చేపట్టానని పేర్కొన్నారు. గ్రామ సమావేశాలలో (చౌపల్స్) సంభాషణలు నిర్వహించడం యొక్క లక్ష్యం అధునాతన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం. ఉత్పత్తిని పెంచడానికి, ఖర్చులను తగ్గించడానికి, ఉత్పత్తులకు న్యాయమైన ధరలను





నిర్ధారించడానికి మరియు నష్టాలను నివారించడానికి ప్రయత్నాలను ముమ్మరం చేయవలసిన అవసరాన్ని మంత్రి హైలైట్ చేశారు. ఇవి 'విక్షిత్ కృషి సంకల్ప్ అభియాన్' యొక్క ప్రధాన లక్ష్యాలు అని ఆయన అన్నారు.

# యోగాతో ఆరోగ్యం.. కలెక్టర్ విజయ కృష్ణన్

అమరావతి, జూన్ 2: యోగా సాధనతో ఆరోగ్యం బాగుంటుందని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. సోమవారం గొలుగొండ మండలం కృష్ణదేవిపేటలో గల అల్లూరి సీతారామరాజు పార్క్ లో ఏర్పాటు చేసిన మెగా యోగా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ? యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లాలో నాలుగు మెగా ఈవెంట్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా కృష్ణదేవిపేట అల్లూరి సీతారామరాజు పార్క్ లో యోగ సాధన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. యోగ మన సమగ్ర జీవన విధానమని, శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని మెరుగుపరిచే శక్తివంతమైన సాధనమని తెలిపారు.

జిల్లాలో మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, వారు మండలాల్లో, గ్రామాల్లో యోగ శిక్షణ అందిస్తారని తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రజలకు యోగా శిక్షణ అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగా



సాధన చేయాలని, యోగా సాధన చేయడం ద్వారా ఆరోగ్యం మెరుగు పడుతుందన్నారు. మన ఆరోగ్యం కోసం రుషులు రూపొందించిన యోగా సాధనాలు ప్రతి ఒక్కరూ అనుసరించాలన్నారు. శారీరక ఇబ్బందులు కలవారు కూడా సాధన చేయుటకు అనుగుణంగా యోగాసనాలు రూపొందించడం జరిగిందని, వారి శరీరానికి అనువైన యోగాసనాలు ప్రతి ఒక్కరూ సాధన చేయాలన్నారు. యోగా సాధనతో మధుమేహం వంటి వ్యాధులు నియంత్రణలో ఉంచుకోవచ్చునన్నారు. ప్రతి ఒక్కరూ యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం రెవెన్యూ డివిజనల్ అధి కారి వీవీ రమణ, జిల్లా టూరిజం అధికారి కే మనోరమ, జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ కే లావణ్య, తహ సీల్దారు ఎల్బీ రామారావు, ఎంపీడీవో, ఇతర అధికారులు, సిబ్బంది, మాస్టర్ ట్రైనర్లు, యోగా సాధకులు పాల్గొన్నారు.

# దేశానికి దిశానిర్దేశం చేస్తున్న తెలంగాణ : ఎన్ ప్రీతం



మహబూబ్‌నగర్, జూన్ 2:పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమంతో పాటు సామాజిక న్యాయంలో సైతం తెలంగాణ దేశానికి దిశానిర్దేశం చేస్తుందని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ ఎన్ ప్రీతం అన్నారు. సోమవారం జిల్లా ఐడిఓసి ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రీతం హాజరయ్యారు. ఆయనతో పాటు వేదికపై జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ రావుల గిరిధర్, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, వనపర్తి మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ముందుగా కలెక్టర్, శాసనసభ్యులతో కలిసి తెలంగాణ అమరవీరుల స్థూపానికి పుష్పగుచ్చంతో నివాళి అర్పించారు.

అనంతరం పోలీసు బలగాల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా యంత్రాంగం తరుపున ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ప్రజలకు శుభాకాంక్షలను తెలిపారు. అనంతరం జయ జయహే తెలంగాణ గీతాలాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు. రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమంతో పాటు సామాజిక న్యాయంలో సైతం తెలంగాణ దేశానికి దిశా నిర్దేశం చేస్తుందని తెలిపారు. రాష్ట్రం ఆవిర్భవించి నేటితో 11 ఏళ్ళు నిండాయని తెలిపారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనిస్తోందన్నారు.

ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం, గృహాలకు ఉచితంగా విద్యుత్తును అందించే గృహజ్యోతి కల్పించినట్లు తెలిపారు. భూభారతి చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చి రాష్ట్రంలో భూసమస్యలను గుర్తించి సత్వర పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ వేదికపై ఆవిష్కరించడంలో విజయం సాధించామని, అమెరికా, దక్షిణ కొరియా, సింగపూర్, దావోస్, జపాన్ దేశాల్లో పర్యటించి భారీగా ప్రభుత్వం పెట్టబడులను సాధించిందన్నారు. హైదరాబాద్ వేదికగా ఏఐ గ్లోబల్ సమ్మిట్, బయో ఏషియా సదస్సు, ప్రపంచ సుందరీమణుల పోటీలను ప్రభుత్వం విజయవంతంగా నిర్వహించిందన్నారు. ఈసందర్భంగా ముఖ్య అతిథి ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధులకు, తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం పోరాడిన వారి కుటుంబ సభ్యులను సత్కరించి గౌరవించారు.

అలరించిన చిన్నారుల సాంస్కృతిక నృత్యాలు..

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఆయా పాఠశాలలకు చెందిన చిన్నారులు సాంస్కృతిక నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈసందర్భంగా ఐడిఓసి ఆవరణలో పోలీస్ శాఖ, ఎస్సీ కార్పొరేషన్, జిల్లా సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా వైద్యశాఖ, జిల్లా వ్యవసాయ శాఖ, పురపాలక, గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ ఎన్ ప్రీతం, కలెక్టర్, ఎమ్మెల్యే సందర్శించి తిలకించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఇతరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ సీత రాములు, జిల్లా వైద్య రోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, నాయకులు రాజేంద్ర ప్రసాద్, శంకర్ నాయక్, చీర్ల జనార్దన్, కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దిగజార్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు

## - మండిపడ్డ వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి

అమరావతి జూన్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగజార్చడంపై వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి మండిపడ్డారు. ఈ సంవత్సర కాలంలో..ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేయలేదని, ఎలాంటి అభివృద్ధి చేయలేదని జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఆయన ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. చంద్రబాబు.. సిఎంగా దశాబ్దాల అనుభవం ఉందని చెప్పుకునే మీకు ఆ అనుభవం ఏం నేర్పింది అని ప్రశ్నించారు. వైయస్ఆర్ సిపి ఐదేళ్ల హయంలో తీసుకున్న అప్పుల్లో కూటమి ప్రభుత్వం ఇప్పటికే 44 శాతం తీసుకున్నారని చెప్పారు. కాగ్, మోస్పి సంస్థలు మీ అసమర్థ, ఆర్థిక దుర్నీతి యోగాన్ని.. గణాంకాలతో సహా వాస్తవాలను వెల్లడించాయని జగన్ పేర్కొన్నారు.

# తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్‌లో ప్యూరిఫైడ్ వాటర్ కేంద్రం ప్రారంభం

నల్గొండ, జూన్ 2:తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్‌లో రైతులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలనే ఉద్దేశంలో ప్యూరిఫైడ్ వాటర్ కేంద్రం ఏర్పాటు చేయటం హర్షనీయం అని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం ప్యూరిఫైడ్ వాటర్ కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మార్కెట్‌లో రైతులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయటం జరుగుతుందని తెలిపారు. మార్కెట్‌కు వచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్‌పర్సన్ చామంతి, పార్టీ మండలాధ్యక్షుడు నరేశ్, పీఏసీఎస్ చైర్మన్ పాలేపు చంద్రశేఖర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# త్రివేండ్రం మరియు కొల్లంలలోని హైవే ప్రాజెక్టులను పరిశీలించడానికి కేరళను సందర్శించిన NHAI చైర్మన్



న్యూఢిల్లీ, జూన్ 2:కేరళలోని వివిధ జాతీయ రహదారుల ప్రాజెక్టుల పురోగతిని అంచనా వేయడానికి మరియు లోతైన సమీక్ష చేయడానికి, భారత జాతీయ రహదారుల అథారిటీ చైర్మన్ శ్రీ సంతోష్ కుమార్ యాదవ్ ఈరోజు రాష్ట్రానికి వచ్చారు. తిరువనంతపురం మరియు కొల్లం జిల్లాల్లోని ప్రాజెక్టు విస్తరణల సమగ్ర తనిఖీకి ఆయన నాయకత్వం వహించారు, నిర్మాణాత్మకంగా సున్నితమైన ప్రాంతాలు మరియు డ్రైనేజీ సమస్యలు మరియు నీటి సంబంధిత దుర్బలత్వాలకు గురయ్యే మండలాలపై దృష్టి సారించి నాణ్యమైన నిర్మాణానికి మరియు ప్రజా సౌకర్యాన్ని పెంచారు.

ఈ తనిఖీలో ఎంచక్కల్, కజకుట్టం, చెంబకమంగళం, కొట్టాయం మరియు మేవరం వంటి కీలక ప్రదేశాలు కూడా ఉన్నాయి. ఈ ప్రదేశాలలో నిలువు హై-కట్ విభాగాలు మరియు స్థిరత్వం మరియు నీటి ప్రవాహ నిర్వహణ యొక్క అత్యవసర మూల్యాంకనం అవసరమయ్యే ప్రాంతాలు ఉన్నాయి. చైర్మన్ వెంట కన్సెషనర్, స్వతంత్ర ఇంజనీర్, తిరువనంతపురం ప్రాజెక్ట్ డైరెక్టర్ మరియు కేరళ NHAI ప్రాంతీయ అధికారి నుండి సాంకేతిక నిపుణులు ఉన్నారు.

రాష్ట్రంలోని వివిధ జాతీయ రహదారి ప్రాజెక్టుల పురోగతిని సమగ్రంగా అంచనా వేయడానికి, ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో కేరళ అంతటా జాతీయ రహదారి ప్రాజెక్టుల అమలులో పాల్గొన్న అన్ని ఔఊంఎ ప్రాజెక్ట్ డైరెక్టర్లు, రాయితీదారులు, కన్సల్టెంట్లు మరియు కాంట్రాక్టర్లు పాల్గొంటారు. ప్రాజెక్టు సమయపాలనను వేగవంతం చేయడం, నిర్మాణ నాణ్యతను పెంచడం, పర్యవేక్షణ విధానాలను బలోపేతం చేయడం మరియు ప్రజలకు అసౌకర్యాన్ని తగ్గించడం వంటి కీలక చర్చా అంశాలు ఉంటాయి.

జాతీయ రహదారి అభివృద్ధిని ప్రభావితం చేసే క్లిష్టమైన సవాళ్లను పరిష్కరించడానికి NHAI చైర్మన్ కేరళ ప్రధాన కార్యదర్శిని కూడా కలుస్తారు. వ్యవస్థాగత అడ్డంకులను పరిష్కరించడం, ఏజెన్సీల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచడం మరియు ప్రస్తుత మరియు భవిష్యత్తు ప్రాజెక్టులను సజావుగా అమలు చేయడానికి వ్యూహాత్మక జోక్యాలను ప్లాన్ చేయడంపై ఈ సమావేశం దృష్టి సారిస్తుంది.

దేశంలో ప్రపంచ స్థాయి జాతీయ రహదారి నెట్‌వర్క్‌ను సృష్టించడానికి NHAI కట్టుబడి ఉంది మరియు జాతీయ రహదారి వినియోగదారులకు నాణ్యమైన నిర్మాణం మరియు సజావుగా ప్రయాణ అనుభవాన్ని నిర్ధారించడానికి అన్ని ప్రయత్నాలు చేస్తోంది.

# అమెరికా దిగుమతులపై రాయితీలను తొలగించనున్న భారత్..

న్యూ డిల్లీ జూన్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );అమెరికా నుంచి దిగుమతి చేసుకుంటున్న వస్తువులకు ఇస్తున్న రాయితీలను క్రమంగా తొలగించాలని భారత్ భావిస్తున్నది. అంతేగాక అగ్రరాజ్యం నుంచి దిగుమతి అయ్యే లోహాలపై అధిక సుంకాలు విధించడానికి కేంద్ర సర్కారు చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం.భారత స్టీల్, అల్యూమినియంపై విధించిన సుంకాలకు ప్రతిస్పందనగా అమెరికాకు చెందిన వస్తువులపై ప్రతీకార సుంకాలు విధిస్తామంటూ ప్రపంచ వాణిజ్య సంస్థ ద్వారా నోటీసులు ఇప్పించినా.. అమెరికా స్పందించకపోవడంతో భారత్ ఈ నిర్ణయం తీసుకుంది. కాగా అమెరికాకు చెందిన కొన్ని రకాల వస్తువులపై ప్రతీకార సుంకాలు విధించనున్నామన్న విషయాన్ని భారత్ ఇటీవల ప్రపంచ వ్యాణిజ్యసంస్థకు వెల్లడించింది.భారత స్టీల్, అల్యూమినియంపై విధించిన సుంకాలకు ప్రతిస్పందనగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రపంచ వాణిజ్యసంస్థ ద్వారా అమెరికాకు నోటీసులు ఇప్పించింది. అయితే ఆ నోటీసులను అగ్రరాజ్యం తిరస్కరించింది. భారత్ నిర్ణయం బహుపాక్షిక వాణిజ్య నియమాలకు అనుగుణంగా లేదని పేర్కొంది. ఉక్కు, అల్యూమినియంపై తమ సుంకాలు భారత్ పేర్కొన్నట్లుగా 'భద్రతా చర్యలు' కాదని, జాతీయ భద్రతా పరిగణనలపై ఆధారపడి ఉన్నాయని తెలిపింది. ఈ విషయంపై భారత్‌తో ఎలాంటి చర్చలు నిర్వహిం చబోమని ట్రంప్ యంత్రాంగంలోని అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో అమెరికా దిగుమతులకు ఇస్తున్న రాయితీలను దామాషా ప్రకారం తొలగించాలని భారత్ భావిస్తోంది. అమెరికా నుంచి వచ్చే లోహాలపై అధిక సుంకాలు విధించడా నికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చాక ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలపై భారీఎత్తున టారిఫ్‌లు విధించారు.భారత్ నుంచి దిగుమతి చేసుకుంటున్న ఉక్కు, అల్యూమినియంలపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు తొలుత ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు.. ఈ సుంకాలను జూన్ 4 నుంచి 50 శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించారు. దీనివల్ల 7.6 బిలియన్ డాలర్ల విలువైన భారత్ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం పడనుంది. దాంతో అగ్రరాజ్యం రక్షణాత్మక వైఖరిని అవలంభిస్తోందని తప్పుపడు తూ భారత్ ప్రపంచ వ్యాణిజ్యసంస్థను ఆశ్రయించింది.సరికొత్త వాణిజ్య ఒప్పందానికి భారత్, అమెరికా అత్యంత సమీపంలోకి వచ్చినట్లు వార్తలొస్తున్న వేళ ఈ పరిణామాలు చోటుచేసుకోవడం గమనార్హం. అమెరికాకు వాణిజ్యలోటును తగ్గించే ందుకు భారత్ చాలా రాయితీలను ఈ డీల్ ద్వారా ఆఫర్ చేసినట్లు ప్రచారం జరిగింది.

# విమానాన్ని ఢీకొన్న పక్షి .. రాంచీలో అత్యవసర ల్యాండింగ్..

రాంచీ, జూన్ 2: ఝార్ఖండ్ రాజధాని రాంచీలో నేడు ఇండిగో విమానానికి పెను ప్రమాదం తృటిలో తప్పింది. విమానం గాల్లో ఉండగా ఓ రాబందు బలంగా ఢీకొనడంతో, పైలట్ చాకచక్యంగా వ్యవహరించి విమానాన్ని రాంచీలోని బిర్సా ముండా విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ చేశాడు.

ఈ ఘటన జరిగినప్పుడు విమానంలో సుమారు 175 మంది ప్రయాణికులు ఉన్నారని, వారందరూ సురక్షితంగా బయటపడ్డారని అధికారులు తెలిపారు.

వివరాల్లోకి వెళితే, పాట్నా నుంచి రాంచీ వస్తున్న ఇండిగో ఎయిర్‌బస్ 320 విమానం, రాంచీ విమానాశ్రయానికి సుమారు 10 నుంచి 12 నాటికల్ మైళ్ల దూరంలో, 3000 నుంచి 4000 అడుగుల ఎత్తులో ప్రయాణిస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మధ్యాహ్నం 1:14





గంటలకు ఈ ప్రమాదం జరిగినట్లు బిర్సా ముండా విమానాశ్రయ డైరెక్టర్ ఆర్ ఆర్ మౌర్య పీటీఐకి వివరించారు.

"ఇండిగో విమానాన్ని రాంచీ సమీపంలో ఒక పక్షి ఢీకొట్టింది. దీంతో పైలట్ విమానాన్ని ఇక్కడ అత్యవసరంగా ల్యాండ్ చేయాల్సి వచ్చింది. ప్రయాణికులందరూ క్షేమంగా ఉన్నారు'' అని మౌర్య తెలిపారు. ఒక రాబందు ఢీకొనడం వల్ల విమానం ముందు భాగంలో కొంత సొట్ట పడిందని, ఇంజనీర్లు ప్రస్తుతం నష్టాన్ని అంచనా వేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

# అందరికీ అందుబాటులో ఉంటా : నూతన జేసీ ఇలక్కియా

అమరావతి, జూన్ 2: జిల్లాలోని రెవెన్యూ, ఇతర సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని నూతన జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియా తెలిపారు. 2017 ఐఏఎస్ కేరళ క్యాడర్ కు చెందిన ఇలక్కియాను జేసీగా నియమిస్తూ తాజాగా సీఎస్ విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ గా సోమవారం ఆమె బందర్ రోడ్డులోని కలెక్టర్ కార్యాలయంలోని జేసీ చాంబర్ లో బాధ్యతలను స్వీకరించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాలో పనిచేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. గతంలో తాను రాజమండ్రి, కాకినాడలో జేసీగా బాధ్యతలు నిర్వహించినట్లు తెలిపారు. ఎవరికి ఏ సమస్య ఉన్నా తనను నేరుగా కలవవచ్చని చెప్పారు. అందరికీ అందుబాటులో ఉంటూ బాధ్యతగా తన విధులను నిర్వహించనున్నట్లు చెప్పారు. జేసీగా బాధ్యతలు స్వీకరించిన ఇలక్కియాకు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పుష్పగుచ్చాలు అందజేసి, శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

# తిరువూరు చైర్మన్ పీఠం టిడిపిదే



-ప్రశాంతంగా చైర్మన్ ఎన్నిక ప్రక్రియ
-హాజరైన టిడిపి, వైసిపి కౌన్సిలర్లు..
-టిడిపికి మద్దతుగా 11 ఓట్లు
-9 కే పరిమితమైన వైసీపీ బలం
-మున్సిపల్ చైర్ పర్సన్ గా నిర్మల
-ఎన్నిక ధ్రువ పత్రం అందజేసిన ఆర్డీవో మాధురి
-శుభాకాంక్షలు తెలిపిన అధికారులు, నాయకులు.
-కార్యాలయం చుట్టూ 144 సెక్షన్..
-పెద్ద ఎత్తున పోలీసుల మోహరింపు

అమరావతి, జూన్ 2:ందరూ అనుకున్నట్లే తిరువూరు నగర పంచాయతీ చైర్మన్ పదవిని తెలుగుదేశం పార్టీ కైవసం చేసు కుంది. ఎంతో ఉత్కంఠత, ఎన్నో మలుపులు తిరిగిన చైర్మన్ ఎన్నికను గట్టి బందోబస్తు మధ్య సోమవారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ తరపున చైర్మన్ గా 1వ వార్డు కౌన్సిలర్ కొలికపోగు నిర్మల ను బలపరుస్తూ 11 మంది కౌన్సిలర్లు మద్దతు తెలుపగా, వైసీపీ తరఫున 15వ వార్డు ప్రసాద్కు అనుకూలంగా 9 ఓట్లు నమోదు అయ్యాయి. దీంతో అత్యధిక కౌన్సిలర్ల ఓటింగ్ పొందిన నిర్మలను చైర్ పర్సన్ గా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తిరువూరు ఆర్డీవో మాధురి ప్రకటించారు. నాయకులు అధికారులు సమక్షంలో ఆమెకు చైర్పర్సన్ గా నియామక పత్రాన్ని అందజేశారు. ఇప్పటికే రెండుసార్లు కోరం లేక వాయిదా పడుతూ వస్తున్న తిరువూరు మున్సిపల్ చైర్పర్సన్ ఎన్నిక ఆదివారం ప్రశాంత వాతావరణంలో జరిగింది. గడిచిన రెండుసార్లు జరిగిన ఎన్నికల సందర్భంగా కార్యాలయ పరిధిలో ఉద్రిక్త వాతావరణం నెలకొనడం, తెలుగు దేశం వైసీపీ నాయకులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవ డం, వాదోపవాదనలు, తోపులాట లతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. రెండోసారి నిర్వహించిన ఎన్నికల్లో వైసిపి కౌన్సిలర్లు ఎన్నికకు హాజరు కాకపోవడంతో వాయిదా పడింది. ఈ నేపథ్యంలో మూడోసారి జూన్ రెండవ తేదీన ఎన్నిక నిర్వహిం చాలంటూ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహిని అధికారిక ఉత్తరులతో అధికారులు ఎన్నికను నిర్వహించారు. మొత్తం 20 వార్డులు, తిరువూరు శాసనసభ్యుడు కొలికపూడి శ్రీనివాసరావు ఎక్స్ అఫీషియల్ ఓటుతో 21 ఓట్లలో 11 టిడిపికి అనుకూలంగా, 9 వైసిపి కనుకూలంగా ఉండగా, మరో వైసిపి వార్డు కౌన్సిలర్ అమె రికాలో ఉండడంతో హాజరు కాలేకపోయారు. చేతులు ఎత్తి చైర్మన్ ఎన్నుకు నే ప్రక్రియలో భాగంగా 11 మంది నిర్మలకు అనుకూలంగా చేతులెత్తగా, మోదుగ ప్రసాద్ కి అనుకూలంగా 9 మంది వైసీపీ కౌన్సిలర్లు ఓటు వేయడంతో నిర్మల ను చైర్పర్సన్ గా ఎంపిక చేస్తూ రిటర్నింగ్ అధికారి నిర్ణయం తీసుకున్నారు. తిరువూరు నగర పంచాయతీ చైర్పర్సన్ ఎన్నిక సందర్భంగా పట్టణంలోని పలు ప్రాంతాలతో పాటు మున్సిపల్ కార్యాలయం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నిక జరిగే కార్యాలయ ప్రాంతంలో 144వ సెక్షన్ విధించిన పోలీసులు ఎన్నిక బందోబస్తు కోసం 20 మంది పోలీసులు పాల్గొన్నారు. ఎక్కడ ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. ఎన్నికకు హాజరయ్యా కౌన్సిలర్లకు అవసరమైన సెక్యూరిటీని కల్పించారు. ఎన్నిక జరిగే ప్రాంతంలోకి కౌన్సిలర్లకు తప్ప మరి ఎవరికి ప్రవేశం లేకుండా భారీ కేట్లను ఏర్పాటు చేశారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై విచారణకు టైం అడిగిన కెసిఆర్

హైదరాబాద్ జూన్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై విచారించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం జస్టిస్ పిసి ఘోష్ ఆధ్వర్యంలో కమిషన్ వేసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఇంజినీర్లను, అధికారులను కమిషన్ విచారించింది. ఇప్పుడు మాజీ సిఎం కెసిఆర్ ను విచారించేందుకు ఘోష్ కమిషన్ సిద్ధమైంది. ఈ క్రమంలో జూన్ 5న విచారణకు హాజరుకావాలని కెసిఆర్ కు నోటీసులు ఇచ్చింది.

అనంతరం మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావుతో ఎర్రవల్లి ఫామ్ హౌజ్ లో పలుమార్లు చర్చించిన కెసిఆర్.. విచారణకు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. అయితే, ఈనెల 5న కాకుండా 11న కాళేశ్వరం కమిషన్ ఎదుట కెసిఆర్ విచారణకు హాజరుకానున్నట్లు సమాచారం. కెసిఆర్ విజ్ఞప్తి మేరకు ఘోష్ కమిషన్ ఈనెల 11న విచారించేందుకు అంగీకరించినట్లు తెలుస్తోంది. కెసిఆర్ తర్వాత హరీశ్ రావు, బిజెపి ఎంపి ఈటల రాజేందర్ ను కూడా కమిషన్ విచారించనుంది. వీరికి ఇప్పటికే నోటీసులు అందజేసింది.

# ఏడాదిలో టీడీపీ ప్రభుత్వం ఫెయిల్

## -సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



అమరావతి, జూన్ 2:రాష్ట్రంలో ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావొస్తున్నా ఇంతవరకు ప్రజలకు ఉపయోగపడే ఒక్క పథకం అమలు చేయలేదని, ప్రభుత్వం ఫెయిల్ అయిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఆరోపించారు. సోమవారం పట్టణంలోని టెక్కే మార్కెట్ యార్డు నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, పట్టణ కార్యదర్శి ప్రసాద్ ల ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ? రాష్ట్రంలోని పేద ప్రజలకు పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇళ్ల స్థలాలివ్వాలని, ఇంటి నిర్మాణాలకు ఐదు లక్షల రూపాయలు కేటాయించాలని, సూపర్ సిక్స్ హామీలను అమలు చేసేవరకు సీపీఐ పార్టీ పోరాటం ఆగదన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ఇవాళ అన్ని మండల కేంద్రాల వద్ద ఇంటి స్థలాలిచ్చి ఇళ్ల నిర్మాణాలకు ఐదు లక్షల రూపాయలు కేటాయించాలంటూ డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని, లేకుంటే వామపక్ష పార్టీలతో పాటు కలిసి వచ్చే అన్ని పార్టీలతో ముందుకు వెళతామన్నారు. గత వైసీపీ ప్రభుత్వం కేవలం సెంటు, సెంటున్నర ఇంటి స్థలాలు 30లక్షల మందికి ఇస్తామని చెప్పి ఎవరికీ ఇవ్వలేదని రామకృష్ణ ఆరోపించారు. రాష్ట్ర క్యాబినెట్ లో తీర్మానం చేసి కూడా నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఇవ్వకపోవడం ఏంటని ఆయన నిలదీశారు.

సీఎం మొదటి సంతకం డీఎస్సీ ఫైల్ ఏమైందన్నారు. దాదాపు ఆరు లక్షల మంది నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారన్నారు. తెలంగాణలో మాదిరి రాష్ట్రంలో కూడా రేషన్ షాపుల్లో సన్నబియ్యం వేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈసమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకన్న, రాధాకృష్ణ, మురళీధర్ సోమన్న, భార్గవ్, డి.శ్రీనివాసులు, మహిళా నాయకురాలు లక్ష్మీదేవి, సుశీలమ్మ హరినాథ్ నంజీవులు శాఖా కార్యదర్శులు హబీబ్ చాంద్ బాషా, హుస్సేన్నా తో పాటు అర్జీదారులు పాల్గొనడం జరిగింది.

# తిరిగి చలామణి లోకి రూ. 2000 నోట్లు-ఆర్బీఐ కీలక ప్రకటన

న్యూ ఢిల్లీ జూన్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) రూ. 2000 నోట్ల గురించి కీలక ప్రకటన చేసింది. వీటిని మే 19, 2023న ఉపసంహరించాలని నిర్ణయించినప్పటికీ, రెండేళ్ల తర్వాత కూడా ప్రస్తుతం రూ. 6,181 కోట్ల విలువైన నోట్లు ఇంకా ప్రజల వద్ద ఉన్నాయని ఆర్బీఐ డేటా సోమవారం తెలిపింది. ఈ నోట్లు ఇప్పటికీ చెల్లుబాటు అవుతాయని, అంటే వాటిని లావాదేవీల కోసం ఉపయోగించవచ్చని ఆర్బీఐ స్పష్టం చేసింది.

నోట్లను ఎలా మార్చుకోవాలి..

2023లో వీటి రద్దు నిర్ణయం ప్రకటించినప్పుడు మొత్తం రూ. 3.56 లక్షల కోట్ల విలువైన రూ. 2000 నోట్లు చలామణిలో ఉన్నాయి. ఆ తర్వాత 2025 మే 31 నాటికి ఈ మొత్తం గణనీయంగా తగ్గి కేవలం రూ. 6,181 కోట్లకు చేరింది. అంటే, 98.26% నోట్లు మాత్రమే ఇప్పటికీ బ్యాంకింగ్ వ్యవస్థకు తిరిగి చేరాయి. మిగిలిన ఆరు వేల కోట్లు ఇంకా ప్రజల వద్దనే ఉన్నాయి. మిగిలిన రూ. 2000 నోట్లను సాధారణ బ్యాంక్ బ్రాంచ్‌లలో డిపాజిట్ చేయడం లేదా మార్చుకోవడం 2023 అక్టోబర్ 7తో ముగిసింది.

పోస్టాఫీస్ ద్వారా..

అయినప్పటికీ, మిగిలిన రూ. 2 వేల నోట్లను ఆర్బీఐ 19 కేంద్రాల ద్వారా ఇప్పటికీ స్వీకరిస్తోంది. ఈ ఆఫీసులు దేశవ్యాప్తంగా ఉన్నాయి. కాబట్టి ప్రజలు తమ వద్ద ఉన్న ఈ నోట్లను అక్కడ డిపాజిట్ చేసుకోవచ్చని తెలిపింది. దీంతోపాటు అక్టోబర్ 9, 2023 నుంచి వ్యక్తులు, వ్యాపారస్తులు తమ రూ. 2000 నోట్లను ఇండియా పోస్ట్ ద్వారా ఆర్బీఐ ఆఫీసులకు పంపవచ్చని వెల్లడించింది. ఈ నోట్ల విలువను వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తారు. ఈ సౌలభ్యం ప్రజలకు సులభంగా నోట్లను తిరిగి ఇవ్వడానికి ఉపయోగపడుతుంది.

ఎందుకు ఈ ఉపసంహరణ..

రూ.2000 నోట్లను ఉపసంహరించడం వెనుక ఆర్థిక వ్యవస్థలో డబ్బు ప్రవాహాన్ని నియంత్రించడం ఆర్బీఐ ఉద్దేశం. ఆర్థిక వ్యవస్థను మరింత పారదర్శకంగా మార్చడంలో భాగంగా నిర్ణయం తీసుకున్నారు. మీ వద్ద రూ. 2000 నోట్లు ఇంకా ఉంటే, వాటిని ఆర్బీఐ ఆఫీసులకు ఇండియా పోస్ట్ ద్వారా పంపించండి. ఆ మొత్తం మీ బ్యాంకు ఖాతాలో జమ అవుతుంది. వ్యక్తులే కాదు, వ్యాపార సంస్థలూ ఈ విధంగా మార్చుకోవచ్చు. ప్రజలు ఎందుకు తిరిగి ఇవ్వలేదు అనడానికి అందుకు అనేక కారణాలు ఉండవచ్చు. కొంతమంది మరచిపోయి ఉండవచ్చు. మరికొంత మందికి సమాచారం తెలియకపోవచ్చు. ఇంకొందరు ఈ నోట్లు వ్యక్తిగతంగా నిల్వ చేసుకుని ఉండవచ్చు. కారణం ఏదైనా సరే, ఆర్బీఐ ఇప్పటికీ వాటిని తీసుకునేందుకు అవకాశం ఇస్తోంది. కాబట్టి వాటిని వీలైనంత త్వరగా మార్చుకోండి.

# అడుగడుగున తెలంగాణ ఉద్యమంలో బిజెపి పాత్ర ఎనలేనిది

-పార్లమెంట్ లో కూడా బిజెపి ఎంపీలు ఓటు వల్లనే తెలంగాణ బిల్లు పాస్ అయ్యింది
-ఎన్నో సిద్ధాంత వైరుధ్యాలు ఉన్నా ఉద్యమ జేఏసీ బిజెపిది కుడా కీలక పాత్ర
-చరిత్ర తెలుసుకుని భారతీయ జనతా పార్టీ పోరాటాలను గుర్తుచేసుకోవాలి
-కిషన్ రెడ్డి కృషితోనే కేంద్రప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి లక్షల కోట్ల రూపాయలు కేటాయింపు
- బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్

హైదరాబాద్ జూన్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); ఎన్నో సిద్ధాంత వైరుధ్యాలు ఉన్నా భారతీయ జనతా పార్టీ ఉద్యమ జేఏసీలో ఉండి ప్రజల కోసం పోరాటం చేసిందని బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ అన్నారు. తెలంగాణ ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం శుభసందర్భంగా భారతీయ జనతా పార్టీ తెలంగాణకు సంబంధించిన ఎలాంటి పాత్ర పోషించిందో ఒకసారి నెమరు వేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.. తెలంగాణ అవతరణ దినోత్సవ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమం లో ఆయన పాల్గొని ప్రసంగించారు. దీన్ని ఒకసారి గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. అడుగడుగున తెలంగాణ ఉద్యమంలో భారతీయ జనతా పార్టీ పాత్ర లేనిది లేదు. ప్రజలు కూడా ఆలోచించాలి. 72 గంటల దీక్ష ఢిల్లీలో పెట్టినప్పుడు పార్లమెంట్ ముట్టడి చేసేటప్పుడు అక్కడ గుర్రాలతో తొక్కించారు. ఈ సమయంలో కిషన్ రెడ్డి కంటికి కూడా గాయమైంది. అనేక బిజెపి కార్యకర్తలకు గాయాలయ్యాయి. లోపలికి వాటర్ కెనాన్లతో దాడిచేసి, అరెస్ట్ చేసి అందరినీ జైల్లో పెట్టారు. ఈ విషయాలు కూడా గుర్తు చేసుకోవాలన్నారు. పార్లమెంట్ లో కూడా భారతీయ జనతా పార్టీకి సంబంధించిన ఎంపీలు ఓటు వేయగానే భారతీయ తెలంగాణ బిల్లు పాస్ అయ్యింది అనే విషయాన్ని గుర్తు చేసుకోవాలి. మా వల్లే తెలంగాణ వచ్చింది అని చెప్తున్నవారు సందర్భంగా చరిత్ర తెలుసుకుని భారతీయ జనతా పార్టీ పోరాటాలను గుర్తు చేసుకోవాలన్నారు. చాలామంది "మేమే ఇచ్చాము, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చింది" అని చెప్పి గొప్పలు చెప్తుంటారు. తెలంగాణ ఉద్యమంలో భారతీయ జనతా పార్టీ ఎలాంటి పాత్ర పోషించింది, కార్యకర్తలు ఏ రకంగా జైలుకు వెళ్లారు, నాయకులు ఏ రకంగా దెబ్బలు తిన్నారు అనే విషయాలను ఆలోచించి కూడా నెమరు వేసుకోవాల్సిన అవసరం ఉంది.



ముఖ్యంగా, ఆనాడు సకల జనుల సమ్మె విరమింపజేసినప్పుడు ప్రజలంతా అయిపోయింది, తెలంగాణ పూర్తయిపోయింది ఇక రాదు, జీవితం లో కూడా రాదు, మరోసారి వెనాన పోయినమనుకుంటున్న సందర్భంలో కిషన్ రెడ్డి ఆనాడు బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్నారు. ఈ రెండు రాష్ట్రాలకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసినప్పుడు తెలంగాణ ఉద్యమ కమిటీకి నేను కో-కన్వీనర్ గా ఉన్నాను. తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటంలో భాగంగా కిషన్ రెడ్డి గారి నేతృత్వంలో పోరుయాత్రతో పాటు అనేక రకాలుగా పోరాటం చేయడం వల్లనే ప్రజల్లో భరోసా వచ్చింది. గ్రామ గామాన వెళ్ళినప్పుడు ఎక్కడికి వెళ్ళినా పార్టీకి యువకులు, మహిళలు పెద్ద ఎత్తున వచ్చి మద్దతు తెలిపారు. అప్పుడు భారతీయ జనతా పార్టీ ఒక జాతీయ పార్టీగా మద్దతు తప్పుకుండా ఇస్తుందనే ఆలోచనలో పడ్డారు. రైల్ రోకోలో భాగస్వామ్యం, జేఏసీలో భాగస్వామ్యం అయినప్పటికీ, పార్టీలు కలవకపోయినా కూడా కేవలం ప్రజల కోసం ఆలోచించాలన్న ఉద్దేశ్యంతో విప్లవ సంఘాలలో భారతీయ జనతా పార్టీ భాగస్వామ్యంగా ఉంది. ఎన్నో సిద్ధాంత వైరుధ్యాలు ఉన్నా భారతీయ జనతా పార్టీ ఉద్యమ జేఏసీలో ఉండి ప్రజల కోసం పోరాటం చేసింది. దీన్ని ఒకసారి గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రజలు కూడా ఆలోచించాలి. 72 గంటల దీక్ష ఢిల్లీలో పెట్టినప్పుడు పార్లమెంట్ ముట్టడి చేసేటప్పుడు అక్కడ గుర్రాలతో తొక్కించారు. ఈ సమయంలో కిషన్ రెడ్డి కంటికి కూడా గాయమైంది. అనేక బిజెపి కార్యకర్తలకు గాయాలయ్యాయి. లోపలికి వాటర్ కెనాన్లతో దాడిచేసి, అరెస్ట్ చేసి అందరినీ జైల్లో పెట్టారు. ఈ విషయాలు కూడా గుర్తు చేసుకోవాలి. అడుగడుగున తెలంగాణ ఉద్యమంలో భారతీయ జనతా పార్టీ పాత్ర లేనిది లేదు. పార్లమెంట్ లో కూడా భారతీయ జనతా పార్టీకి సంబంధించిన ఎంపీలు ఓటు వేయగానే భారతీయ తెలంగాణ బిల్లు పాస్ అయ్యింది అనే విషయాన్ని గుర్తు చేసుకోవాలి. మా వల్లే తెలంగాణ వచ్చింది అని చెప్తున్నవారు సందర్భంగా చరిత్ర తెలుసుకుని భారతీయ జనతా పార్టీ పోరాటాలను గుర్తు చేసుకోండి. బిజెపి పార్టీది తెలంగాణ ఉద్యమం లో పేక్షక పాత్ర అని కాంగ్రెస్ అంటోంది.. మా పార్టీ ఉద్యమ చరిత్ర చూడండి..భారతీయ జనతా పార్టీ నాయకులు అనేకసార్లు జైలుకు వెళ్లారు, ఓట్లు, సీట్ల కోసం కాకుండా కేవలం తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం పోరాడారు. ఆనాటి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఇప్పటికీ పోరాటం కొనసాగిస్తున్నారు. ఆయన కృషితోనే కేంద్రప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి లక్షల కోట్ల రూపాయలు కేటాయించడం గుర్తు చేసుకోవాలన్నారు.

# క్రీడల్లో గెలుపు ఓటములు సహజం-ఎంపీ వద్దిరాజు




ఖమ్మం, జూన్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );క్రీడలు ఆడడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, ఆరోగ్యం పెంపొందుతాయని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. ఎంపీ రవిచంద్ర తన తల్లిదండ్రులు స్వర్గీయ వద్దిరాజు నారాయణ-వెంకటనర్సమ్మల జ్ఞాపకార్థం ఖమ్మం వర్తక సంఘం ఆవరణలో ఏర్పాటు చేసిన నేషనల్ ఛాంపియన్ షిప్ -2025 కరాటే పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తన తల్లిదండ్రుల చిత్రపటానికి పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, కరాటేను కూడా క్రీడలలో భాగంగానే చూడాల్సి ఉంటుందని, ఇందులో బాగా రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా ఎంతో మంది కీర్తి గడించిన వారున్నారన్నారు. చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని, శ్రద్ధ చూపాలని, ఇందులో కూడా చక్కని భవిష్యత్తు ఉందని విద్యార్థులకు ఉద్బోధ చేశారు. ఖమ్మంకు చెందిన పోలీస్ అధికారి సాధుల సారంగపాణి కూతురు మేఘన షూటింగ్ లో విశేష ప్రతిభ కనబరుస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు పతకాలు సాధించారని ఎంపీ రవిచంద్ర వివరించారు. మేఘన, సానియా మీర్జా, నిఖత్ జరీనా వంటి ప్రముఖ క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకుని బాలికలు ఆయా క్రీడల్లో రాణించాలని ఎంపీ రవిచంద్ర సలహానిచ్చారు. కరాటే నేర్చుకోవడం చాలా మంచిదని స్వీయరక్షణకు ఇది దోహదపడుతుందని చెప్పారు. కరాటేలో సుదీర్ఘ అనుభవం గడించిన, వివిధ పోటీలలో విశేష ప్రతిభ చూపి ఎన్నో మెడల్స్ సాధించిన జల్లెల శ్రీనివాసరావు సుమన్ షోటోకాన్ స్పోర్ట్స్ కరాటే-డూ అకాడమీ ఇండియా పేరుతో, మా తల్లిదండ్రులు వద్దిరాజు నారాయణ-వెంకటనర్సమ్మల జ్ఞాపకార్థం ప్రతి ఏటా హైదరాబాద్, వరంగల్, ఖమ్మం నగరాలలో పోటీలు నిర్వహిస్తుండడం అభినందనీయమని ఎంపీ వద్దిరాజు చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర బాలబాలికల కరాటే పోటీలను కొద్దిసేపు తిలకించి వారిని మరింత ఉత్సాహపరిచారు, ప్రోత్సహించారు, పోటీలలో ప్రతిభ చూపిన వారికి మెడల్స్, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్జి కే.మురళీమోహన్, సినీ హీరో రణధీర్, సినీ నిర్మాత తాజ్, ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చిన్ని కృష్ణారావు, బీఆర్ఎస్ నాయకుడు తోట వీరభద్రం, పోలీస్ ఇన్స్పెక్టర్ స్వామి తదితర ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు.

# రాష్ట్ర అవతరణ కోసం అమరుల త్యాగాలు మరువలేనివి

## -జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి

సంగారెడ్డి జూన్ 02 (నేటి నిజం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రం అవతరణ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి సమీకృత కలెక్టరేట్ ప్రాంగణం లో అమరవీరుల స్తూపానికి నివాళులర్పించి, కలెక్టరేట్లోనూ, జిల్లా పరిషత్ కార్యాలయనీ లోనూ, జాతీయ జెండా ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు,

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ రాష్ట్రం కోసం అమరుల త్యాగాలు మరువలేనివి అని అన్నారు.

తెలంగాణ సాధించిన ఘనతను నలుదిక్కులా చాటేలా, ప్రత్యేక రాష్ట్రం ద్వారా ప్రజల జీవితంలో వచ్చిన మార్పు తెలియజేసేలా ఘనంగా రాష్ట్ర దశాబ్ది వేడుకలను నిర్వహించు కుంటున్నందుకు సంతోషిస్తున్నానని పేర్కొన్నారు.

తెలంగాణ ఏర్పాటు ప్రాముఖ్యతను రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పల్లెల్లో వివరిస్తూ ఉద్యమకారులు ఉద్యమంలో కీలక పాత్ర పోషించడం, ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాల ఫలితంగా దశాబ్దాల కల నెరవేరిందని గుర్తు చేశారు.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం



సాధించిన ప్రగతిని గుర్తు చేసుకుంటూ 11 వసంతాలు పూర్తి చేసుకొని 12వ వసంతంలోకి అడుగుపెట్టిన చారిత్రక సందర్భంలో రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందని వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించారు.

మన సంగారెడ్డి జిల్లాను అన్ని రంగాల్లో, అభివృద్ధి పథంలో ముందు ఉంచాలని కోరుతూ, నిరంతరం ప్రజల్లో అవగాహన పెంపొందిస్తూ ప్రజలను చైతన్యపరచడంలో తమవంతు సహకారం ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల కు మరోసారి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్య, వైద్యం తెలంగాణ అగ్రగామిగా నిలుస్తుంది భూభారతి, రైతు రుణమాఫీ, ప్రజా ప్రభుత్వ ఆరు గ్యారెంటీ ల పథకాలు క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలవుతున్నాయన్నారు

పజలు కోరుకునే సంక్షేమం ప్రజాపాలన ప్రజా ప్రభుత్వంలోనే సాధ్యపడుతుంది అన్నారు.

వేడుకల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు ) చంద్రశేఖర్, (రెవెన్యూ) మాధురి జిల్లా అధికారులు, సిబ్బంది.

# తొలి ట్రాన్స్ జండర్ జంటకు ఊరట..సంచలన తీర్పు ఇచ్చిన కేరళ హైకోర్టు

తిరువనంతపురం, జూన్ 2: సమాజంలో ట్రాన్స్‌జెండర్ల హక్కుల పరిరక్షణ దిశగా కేరళ హైకోర్టు ఒక చరిత్రాత్మక తీర్పును వెలువరించింది. ఓ ట్రాన్స్‌జెండర్ దంపతుల అభ్యర్థన మేరకు వారి బిడ్డ జనన ధృవీకరణ పత్రంలో 'తల్లి', 'తండ్రి' అనే పదాలకు బదులుగా లింగ రహితంగా పేరెంట్స్ అని నమోదు చేయడానికి అనుమతించింది. ఈ మేరకు జస్టిస్ జియాద్ రెహమాన్ ఏఏ నేతృత్వంలోని ధర్మాసనం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో ఇలాంటి తీర్పు వెలువడటం ఇదే ప్రప్రథమం.

వివరాల్లోకి వెళితే, కేరళకు చెందిన ట్రాన్స్‌జెండర్ దంపతులు జహాద్ (ట్రాన్స్‌మ్యాన్), జియా పావల్ (ట్రాన్స్‌వుమన్). వీరు రాష్ట్రంలో తొలి ట్రాన్స్‌జెండర్ తల్లిదండ్రులుగా గుర్తింపు పొందారు. తమకు జన్మించిన బిడ్డ జనన ధృవీకరణ పత్రంలో తమను తల్లి, తండ్రిగా కాకుండా, ఇద్దరినీ కేవలం పేరెంట్స్ గా, వారి లింగాలను ప్రస్తావించకుండా నమోదు చేయాలని వారు కోరారు. ఈ మేరకు సవరించిన సర్టిఫికెట్‌ను జారీ చేయాలని అధికారులను ఆదేశిస్తూ హైకోర్టు తీర్పు చెప్పింది. "పిటిషనర్ల పేర్లను వారి లింగాలను ప్రస్తావించకుండా, తండ్రి, తల్లి పేర్ల కాలమ్స్‌ను తొలగించి, వారిని తల్లిదండ్రులుగా (పేరెంట్స్‌గా) పొందుపరుస్తూ జనన ధృవీకరణ పత్రాలను జారీ చేయాలని ఐదవ ప్రతివాదిని ఆదేశిస్తూ ఈ రిట్ పిటిషన్ పరిష్కరించామని కోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది.

గతంలో, కోజికోడ్ కార్పొరేషన్ అధికారులు బిడ్డకు జనన ధృవీకరణ పత్రాన్ని జారీ చేస్తూ, అందులో జహాద్‌ను 'తల్లి (ట్రాన్స్‌జెండర్)' గా, జియాను 'తండ్రి (ట్రాన్స్‌జెండర్)' గా పేర్కొన్నారు. అయితే, తమ బిడ్డకు భవిష్యత్తులో ఎలాంటి గందరగోళం లేదా వివక్ష ఎదురుకాకుండా ఉండాలనే ఉద్దేశంతో, దంపతులు ఈ లింగ-నిర్దిష్ట పదాలను వ్యతిరేకించారు. తమను కేవలం 'పేరెంట్' గానే పేర్కొనాలని పట్టుబట్టారు.

ఈ మార్పు కోసం వారు 2023లోనే అధికారులను సంప్రదించారు. అయితే, అధికారులు వారి అభ్యర్థనను పట్టించుకోకపోవడంతో, దంపతులు కేరళ హైకోర్టును ఆశ్రయించారు. సర్టిఫికెట్‌ను సవరించడానికి నిరాకరించడం తమ ప్రాథమిక హక్కులను, తమ బిడ్డ హక్కులను ఉల్లంఘించడమేనని వారు తమ పిటిషన్‌లో వాదించారు. వారి వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం, వారి అభ్యర్థనను మన్నిస్తూ తాజాగా ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తీర్పు ట్రాన్స్‌జెండర్ల హక్కుల సాధనలో ఒక మైలురాయిగా నిలుస్తుందని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## తెలంగాణ ప్రజలకు చంద్ర బాబు నాయుడు శుభాకాంక్షలు

అమరావతి జూన్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: తెలుగువారు ఎక్కడున్నా సమున్నతంగా ఎదగాలన్నదే తమ ఆలోచన, ఆంకాంక్ష అని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. తెలుగు రాష్ట్రాలుగా వేరైనా తెలుగు ప్రజలు, తెలుగు జాతి ఒక్కటేనని సిఎం అన్నారు. 11 వ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్న తెలంగాణ ప్రజలకు తన శుభాకాంక్షలు తెలియజేశారు. ఎక్స్ (ట్వీ) ద్వారా స్పందించారు. తెలంగాణలో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, అభివృద్ధి పథంలో సాగాలని కోరారు. తెలుగు రాష్ట్రాలు అభివృద్ధిలో పోటీపడుతూ అగ్రస్థానానికి చేరుకోవాలని సూచించారు. తెలుగుజాతి తిరుగులేని శక్తిగా నిలవాలని, ప్రతి తెలుగు పౌరుడు భాగస్వామి కావాలని చంద్రబాబు స్పష్టం చేశారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ.




సంగారెడ్డి జూన్ 2 (నేటి నిజం ప్రతినిధి) సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా విశదపరిచారు.

ఈ వేడుకల్లో కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఎస్పీ పరితోష్ పంకజ్ , నారాయణఖేడ్ శాసన సభ్యులు సంజీవ్ రెడ్డి, ఎమ్ ఎల్ సి అంజిరెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంజయ్య, అదనపు కలెక్టర్లు మాధురి, చంద్రశేఖర్ , వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు పుర ప్రజలు పాల్గొన్నారు

ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించారు., ఇతర విద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.

జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబించేలా వివిధ శాఖల ఆధ్వర్యంలో శకటాలను ప్రదర్శించారు.

వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, అటవీ, పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమం, నీటి పారుదల, ఫిషరీస్, వివిధ శాఖల ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేశారు.

ముఖ్య అతిథితో కలిసి కలెక్టర్ ఇతర అధికారులు స్టాల్లను సందర్శించారు.

తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించిన ప్రజాప్రతినిధులు, అధికారులు×

అమరవీరుల త్యాగాల పునాదులపై, పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు .

రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల స్ఫూర్తితో తెలంగాణ ప్రగతిలో అన్ని వర్గాల ప్రజలు మమేకం కావాలని పిలుపునిచ్చారు.

# చదువుతోనే బంగారు భవిష్యత్తు.. జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి

కరీంనగర్, జూన్ 2: చదువుతోనే బంగారు భవిష్యత్తు సాధ్య పడుతుందని జగిత్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి రత్న పద్మావతి అన్నారు. సేవా భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాసాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి సోమవారం సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత ఆశయాలను ఎంచుకొని వాటిని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలన్నారు.

బాల్యం నుండే రాజ్యాంగ వ్యవస్థల పట్ల, చట్టాల పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తూ వారిని ఉన్నతంగా తీర్చిదిద్దే ఆశయంతో పనిచేస్తున్న వాల్మీకి ఆవాస నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ గంప కరుణాకర్ మనుమరాలు యష్ణశ్రీ జన్మదినం సందర్భంగా 65 మంది ఆవాస విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను జిల్లా న్యాయమూర్తి చేతుల మీదుగా పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఆవాస నిర్వాహకులు డాక్టర్ భీమనాతిని శంకర్, నందెల్లి మదన్ మోహన్ రావు, కైలాసం, అశోకరావు, సంపూర్ణ చారి, మధుకర్, నరసింగరావు, సత్యం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ఐ.ఐ.టి అడ్వాన్స్-2025 ఫలితాలలో "అల్ఫోర్స్" విద్యార్థుల ప్రతిభ




కరీంనగర్, జూన్ 2: (నేటినిజం ప్రతినిధి): సోమవారం ప్రకటించబడిన ఐ.ఐ.టి అడ్వాన్స్ - 2025 ఫలితాలలో మా అల్ఫోర్స్ విద్యార్థులు వివిధ క్యాటగిరీలలో జాతీయస్థాయిలో అద్భుత ర్యాంకులు సాధించారని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా.వి.నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ ఫలితాల్లో అజ్మీరాపురుషోత్తం నాయక్ 166వ ర్యాంకు సాదించగా, పి.ఎన్. సాయిధృవ 557, ఎన్. అనిరుద్సాయి 657, బి. అదిత్యా 945, 2.2 1203, . 1224, 2. 1329, 5.5 1506, 2. 1604, బి.చైత్రశ్రవ్ రాజు 1640, ఇ. శశిలాల్ 1899, కె. విరేంద్రప్రసాద్ 2120, డి. కార్తిక్డి 2150, ఎస్. విఘ్నేష్ 2293,డి. అభిరామ్ 2349, ఎ. శశిప్రితమ్ 2463, ఇ. అంకీత్సాయి 2613, మహ్మద్బులాక్ 2766, డి. విశాల్ 2917 ర్యాంకులు సాదించి "అల్ఫోర్స్" ఖ్యాతిని మరింత పెంచారని తెలిపారు. 1,000 లోపు 4 మంది విద్యార్థులు,2,000 లోపు 11 మంది విద్యార్థులు,3,000 లోపు 19 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించడము విశేషం.పటిష్ట ప్రణాళికతో విద్యాబోధన, నిరంతర పర్యవేక్షణ మరియు విద్యార్థుల ఆహర్నిష కృషి ఇంతటి ఘనవిజయానికి తోడ్పడ్డాయి. ప్రతి సంవత్సరం అల్ఫోర్స్ అందించిన ఐఐటి కోచింగ్ ద్వారా ప్రతిష్టాత్మక ఐఐటిలలో సీట్లు సాదించే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేయుచున్నాను. నీట్ మరియు ఎప్సెట్లలో కూడా మా అల్ఫోర్స్ చిన్నారులు అద్భుతంగా రాణించారు.ఐఐటి-2025 ఫలితాలలో అద్భుత ర్యాంకులు సాధించిన మా అల్ఫోర్స్ అణిముత్యాలను మరియు వారి తల్లిదండ్రులను మన:స్ఫూర్తిగా అభినందిస్తున్నాను మరియు ఇంతటి ఘనవిజయానికి తోడ్పడిన అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

-జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

-లబ్ధిదారులకు పథకాలు పంపిణీ

-అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



రాజన్న సిరిసిల్ల, జూన్ 2: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లా పోలీస్ భవన్ సమీపంలోని పరేడ్ గ్రౌండ్ లో సోమవారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ముందుగా సిరిసిల్లలోని పాత బస్ స్టాండ్ సమీపంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే తదితరులతో కలిసి నివాళు లర్పించారు. అనంతరం పరేడ్ గ్రౌండ్లో జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా తన సందేశాన్ని వినిపించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

జిల్లాలోని 110 స్వశక్తి సంఘాలకు 102 కోట్ల 45 లక్షల బ్యాంక్ లింకేజీ రుణాలను పంపిణీ చేశారు. ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి ఆధ్వర్యంలో ప్రతి గ్రామానికి నాణ్యమైన విధానం ? రైతన్నకు నేస్తం( యథా బీజం ? తథా సస్యం) పేరిట వానాకాలం 2025లో నాణ్యమైన వితనాలను పలువురు రైతులకు అందజేశారు. టీ ప్రైడ్ పథకం కింద 42 మంది ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు 1 కోటి 85 లక్షల సబ్సిడీ మంజూరు పత్రాలు పంపిణీ చేశారు.

శకటాల ప్రదర్శన

రవాణా శాఖ, ఆర్టీసీ ఆధ్వర్యంలో శకటాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ఆధ్వర్యంలో అందించే సేవలు, పథకాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపరెడ్డి వేములవాడ సిరిసిల్ల ఆర్డీవోలు రాధాబాయి వెంకటేశ్వర్లు, అడిషనల్ ఎస్పీ చంద్రయ్య డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి,సిరిసిల్ల తహసిల్దార్ మహేష్ కుమార్ మున్సిపల్ కమిషనర్లు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా గోవులను తరలిస్తే చర్యలు తప్పవు: రాచకొండ సీపీ సుధీర్‌బాబు

హైదరాబాద్, జూన్ 2: అక్రమంగా గోవులను తరలిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని రాచకొండ సీపీ సుధీర్‌బాబు హెచ్చరించారు. బక్రీద్ పండుగ నేపథ్యంలో అక్రమంగా నగరానికి గోవులను తరలిస్తున్నారనే సమాచారంతో రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆగపల్లి వద్ద సాగర్ రహదారిపై వాహనాలను తనిఖీ చేశారు. రాచకొండ సీపీ సుధీర్ బాబు ఆధ్వర్యంలో ఈ సోదాలు నిర్వహించారు.

తనిఖీల సందర్భంగా సీపీ సుధీర్‌బాబు మాట్లాడుతూ.. గోవులను అక్రమంగా ఎవరైనా తరలిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆగపల్లి సాగర్ రహదారిపై నిరంతరం మంచాల పోలీసులు నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే విధి నిర్వహణ లో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బక్రీద్ పండుగ సందర్భంగా సాగర్ రహదారిపై 24 గంటలు పోలీసులు వాహనాలను తనిఖీ చేయాలని ఆదేశించారు.

# జాతీయ జెండాను ఎగురవేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే



రాజన్న సిరిసిల్ల, జూన్ 2: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి గితే జాతీయ జెండాను ఎగురవేశారు.

ఈ వేడుకల్లో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి,అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,ఏఓ పద్మ, సిఐలు, ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కరీంనగర్, జూన్ 2: (నేటినిజం ప్రతినిధి): కరీంనగర్ లోని అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఆల్ఫోర్స్ సంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణాలలో ఏర్పాటు చేసినటువంటి తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలవేసి మరియు తెలంగాణ అమరవీరుల చిత్రపటానికి ఘనంగా పుష్పాంజలి ఘటించారు.

ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది త్యాగదనుల ఫలితమే నేటి తెలంగాణ అని గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారాధ్యంలో ప్రభుత్వం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుండడం చాలా హర్షించదగ్గ విషయమని ప్రత్యేకంగా యువతకు ఎన్నో అవకాశాలు కల్పిస్తూ ఉపాధి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడం యువతకు గొప్ప వరమని వారు చెప్పారు.రైతులు తెలంగాణ రాష్ట్రంలో కృషి చేస్తున్నారని అందుకు ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం తినుబండారాలకు గిడ్డంగులా మారాయని వారు చెప్పారు. ఇటీవల కాలంలో ప్రభుత్వం వారు సబ్బండ వర్గాలకు, పేద ప్రజలకు రేషన్ కార్డులను జారీ చేయడం శుభ పరిణామమని, పేదరికం లేని తెలంగాణ రాష్ట్రంగా చూడడమే ప్రతి ఒక్కరు ధ్యేయంగా పెట్టుకోవాలని మరి ఆ లక్ష్యం వైపు ప్రతి ఒక్కరు పయనించి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని చెప్పారు. ఆచార్య జయశంకర్ గారి మార్గదర్శకమును అనుసరిస్తూ, ప్రజాకవి కాళోజి నారాయణరావు గారి ఆశయాల కనుగుణంగా ప్రణాళికలను రూపొందించి అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగి భావితరాలకు తెలంగాణ ఆదర్శంగా ఉండే విధంగా పాటుపడి చరిత్ర పుటల్లో సువర్ణ అక్షరాలతో ఉండాలని ఆకాంక్షించారు×తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ ఆశయాలను ఏర్పరచుకొని సమాజంలో శాంతి స్థాపనకై కృషిచేసి ఆదర్శంగా నిలవాలని సూచించారు.కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు ఆలపించినటువంటి పలు తెలంగాణ గేయాలు మరియు కవితలు అలరించాయి. ప్రాంగణాలు జై తెలంగాణ - జై జై తెలంగాణ, తెలంగాణ అమరవీరులకు జోహార్ జోహార్ అనే నినాదాలతో మార్మోగాయి. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు×.శ్రీ

# క్రీడా రంగానికి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ప్రోత్సాహం అభినందనీయం

-మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

-బ్యాడ్మింటన్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రధానం




కరీంనగర్, జూన్ 2: (నేటినిజం ప్రతినిధి): బ్యాడ్మింటన్ క్రీడకు ప్రపంచవ్యాప్తంగా ఒక ప్రత్యేక ఉన్నదని, బ్యాడ్మింటన్ ఆడటం ద్వారా శారీరక దృఢత్వాన్ని సులభంగా పొందగలుగుతామని తద్వారా ఆరోగ్యకరమైన జీవితాన్ని అనుభవించగలుగుతారని తెలంగాణ రాష్ట్ర ఐటి, శాసనసభ వ్యవహారాలు, పరిశ్రమలు, కమ్యూనికేషన్ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.

కరీంనగర్ బాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్ "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డితో కలిసి స్థానిక కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసినటువంటి అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత, క్రీడాకారులు నాపై విశ్వాసంతో నన్ను తెలంగాణ రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్కు అధ్యక్షునిగా ఎన్నుకున్నారని తద్వారా బ్యాడ్మింటన్ క్రీడను పరిరక్షించే బాధ్యత పెరిగిందని వారు తెలిపారు. ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు గోపీచంద్ గారి ప్రోత్సాహంతో తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లా కేంద్రాలలో ఇండోర్ స్టేడియంల నిర్మాణానికి కృషి చేస్తున్నామని, బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారి సౌజన్యంతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడానికి తను ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉన్నానని, నిర్వాహకులకు తన వంతు సహాయ సహకారాలను అందించడమే కాకుండా బ్యాడ్మింటన్ క్రీడా స్ఫూర్తిని పరిరక్షించడానికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు.

విద్యారంగంలో రాణిస్తూ క్రీడా రంగానికి ప్రోత్సాహాన్ని ఇస్తున్న "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. అసోసియేషన్ చైర్మన్ "అల్ఫోర్స్" డా.వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ బ్యాడ్మింటన్ క్రీడకు పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి, క్రీడాకారుల్లో బ్యాడ్మింటన్ క్రీడ పట్ల ఆసక్తిని పెంపొందించడానికి వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

మంత్రి వారి జన్మదిన పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో బ్యాడ్మింటన్ టోర్నమెంట్ను చాలా గొప్పగా నిర్వహించడం జరిగినదని తెలిపారు. ఈ టోర్నమెంట్లో విశేష సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటారని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం, జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ గారు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం గారు, మాజీ ప్రభుత్వ విప్ ఆరెపల్లి మోహన్, కార్యదర్శి గుంటపల్లి స్వామి, అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు, కోచ్ లు, కాంగ్రెస్ నాయకులు, తల్లిదండ్రులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# కోరుట్ల మున్సిపాలిటీలో100 రోజుల కార్యాచరణ ప్రణాళికకు శ్రీకారం

కరీంనగర్, జూన్ 2:పట్టణంలోని మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యల పరిష్కారంతోపాటు అభివృద్ధి పనులను చేపట్టేందుకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ నిర్వహిస్తున్నట్లు కోరుట్ల మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం 100 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నుంచి జాతీయ రహదారి మీదుగా కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌక్ వద్ద మానవహారం గా నిలిచి ప్రతిజ్ఞ చేశారు.

కార్యాలయ ఉద్యోగులు, మెప్మా సిబ్బందికి వందరోజుల కార్యచరణ ప్రణాళిక పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 100 రోజుల ప్రణాళికలో భాగంగా మొత్తం 51 కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల కార్యక్రమాన్ని కోరుట్ల ప్రజలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తడి, చెత్త పొడి చెత్త వేరు చేసే విధానం గురించి, ప్లాస్టిక్ నిషేధం, పబ్లిక్ టాయిలెట్ల వినియోగం, పరిసరాల పరిశుభ్రత, వనమహోత్సవం, భువన్ సర్వే, మహిళ సంఘాల పథకాల అమలు, మలేరియా డెంగ్యూ నివారణ చర్యలు, డ్రై డే ఫ్రైడే కార్యక్రమ నిర్వహణ, స్వచ్ఛత పోటీలు, మహిళా సంఘాలకు పురోగతిపై వివిధ కార్యక్రమాలు ఉంటాయన్నారు.

# రైతులకు కంది, పెసర విత్తనాల పంపిణీకి చర్యలు : వ్యవసాయ సహాయ సంచాలకులు బిక్షపతి

మెదక్, జూన్ 2:: జహీరాబాద్ డివిజన్ పరిధిలోని మండలాల్లో రైతులు విత్తన స్వయం సమృద్ధి సాధించే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనాలను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జహీరాబాద్ వ్యవసాయ సహాయ సంచాలకులు బిక్షపతి అన్నారు.

ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ, ప్రో.జయశంకర్ సార్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో ఆయా మండలాల్లోని గ్రామాల్లోని రైతులకు సాగుకు అవసరమగు కంది, పెసర విత్తనాలను మంగళవారం పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు.

వానాకాలం సీజన్లో రైతులు పంటల సాగు చేసుకునేందుకు అవసరమయ్యే ఎంజీజీ-295 అనే రకం పెసర విత్తనం డివిజన్ పరిధిలోని న్యాల్కల్ మండలానికి 100 కిట్లు, ఝరాసంగం మండలానికి 80 కిట్లు, జహీరాబాద్ మండలానికి 20 కిట్లు, డబ్ల్యూఆర్జీ-93 అనే రకం కంది కోహీర్ మండలానికి 50 కిట్లు, ఝరాసంగం మండలానికి 50 కిట్లు, మొగుడంపల్లి మండలానికి 48 కిట్లు, జహీరాబాద్ మండలానికి 59 కిట్లు మంజూరు చేసిందన్నారు.

మూడు కిలోల చొప్పున ఉన్న కంది, పెసర విత్తనాల ప్యాకెట్లను ఆయా మండలాల్లో ఎంపిక చేసిన అభ్యుదయ రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

# బిజెపి నేత మాసం గణేష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్...




కరీంనగర్, జూన్ 2: (నేటినిజం ప్రతినిధి): కరీంనగర్ పట్టణం తొమ్మిదవ డివిజన్ బిజెపి కాంటెస్టెడ్ కార్పొరేటర్, ఈస్ట్ జోన్ ప్రధాన కార్యదర్శి మాసం గణేష్ మాతృమూర్తి మాసం కమల రెండు రోజుల క్రితం అనారోగ్య కారణాలతో మృతి చెందారు. మరణ వార్త తెలుసుకొని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు

బండి సంజయ్ కుమార్ , మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ ఎంపీపీ వాసాల రమేష్ , బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ , రాపర్తి ప్రసాద్ , కొట్టే మురళీకృష్ణ , కోడూరి మహేందర్ గౌడ్ తదితర బిజెపి నాయకులు మాసం గణేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు . ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కీ. శే. మాసం కమల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులందరూ మనోధైర్యంతో ఉండాలని , వారందరినీ ఓదార్చారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: B. Devadas.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.